108 TV

సంచలన వార్తలకు
# నేడు
TELUGU DAILY

సంచలన వార్తలకు నేడు TELUGU DAILY
విలేకరులు కావలెను
నేడు తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల్లో స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు nedudailynews@gmail.comకు మీ బయోడెటాను పంపగలరు.
9848992874
9346984911

మంగళవారం-22.10.2024 | హైదరాబాద్ సంపుటి -2 సంచిక-178 | పేజీలు -8 వెల: రూ.2
www.nedudailynews.com




# మెరీడియన్ దందా

## ఫీజు జాప్యం పేరిట నిలువుదోపిడీ?

- రూ.లక్షల్లో ఫీజులు.. రూ.వేలల్లో జరిమానా?
- రంగారెడ్డి డీఈఓకు ఫిర్యాదు చేసిన బాధితులు
- ఎట్టకేలకు విచారణకు ఆదేశించిన డీఈఓ సుశీందర్‌రావు
- ఎడ్యుకేషన్ మాఫియాపై ఈడీ రైడ్స్ కోసం డిమాండ్

రంగారెడ్డి బ్యూరో, నేడున్యూస్: ప్రభుత్వం మారినా.. విద్య పేరిట జరుగుతున్న దోపిడీ మాత్రం మారడం లేదు. గత ప్రభుత్వ హయాంలో పేట్రేగిపోయిన ఎడ్యుకేషన్ మాఫియా ప్రస్తుత ప్రజాపాలనలోనూ డోంట్‌కేర్ అంటోంది. ఇంటర్నేషనల్ స్కూల్స్.. కార్పొరేట్ స్కూల్స్.. డిజిటల్ స్కూల్స్.... ఇలా ఇష్టానుసారంగా పేర్లు పెట్టుకుని రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ... ఫీజుల చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నారంటూ అమాయక చిన్నారులను క్లాస్ రూం బయట నిల్చోబెట్టడంతో పాటు రూ.వేలల్లో జరిమానాలు వసూలు చేస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది.

**ఏకంగా విద్యాశాఖను సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నా కార్పొరేట్ మాఫియా దోపిడీకి చెక్‌పెట్టలేకపోతున్నారు. ఈ క్రమంలోనే మాదాపూర్‌లోని మెరీడియన్ స్కూల్ యాజమాన్యం రూ.వేలల్లో జరిమానాలను వసూలు చేస్తుండటం చూస్తుంటే రాష్ట్రంలో కార్పొరేట్ విద్య పేరిట జరుగుతున్న మోసాలను అరికట్టేది ఎవరు? అనేది అంతుచిక్కడం లేదు.**

ఒక్కపూట అన్నం తినైనా తమ పిల్లలకు ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు తల్లిదండ్రులు తపిస్తుంటారు. అందుకోసం తమ స్థాయిని మరిచి భారమని తెలిసినా అప్పులు చేసి పిల్లలను పేరొందిన విద్యాసంస్థల్లో చేర్పించి విద్యను అందించేందుకు ఆరాపడుతుంటారు. ముఖ్యంగా మద్యతరగతి ప్రజలు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అప్పులు చేసి కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూళ్లకు పంపిస్తున్నారు. మరికొందరు ఆరంకెల జీతాలు వస్తున్నా... రూ.లక్షలు ఫీజులు చెల్లించి పిల్లలను చదివిస్తున్నారు. అయితే ఫీజుల నియంత్రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షణలోని విద్యాశాఖలో దోపిడీ పెరిగిపోయింది. పేట్రేగిపోతున్న విద్యా సంస్థల మాఫియా ఫీజు జాప్యం పేరిట రూ.వేలల్లో జరిమానా విధిస్తూ రశీదులు ఇస్తుండటం ఆందోళన కలిగించేదిగా మారింది. ప్రభుత్వం ఎన్ని హెచ్చరికలు చేసినా.. డోంట్‌కేర్ అన్నట్లు కార్పొరేట్ మాఫియా మారిపోయింది. ఈ క్రమంలోనే మాదాపూర్‌లోని మెరీడియన్ స్కూల్ యాజమాన్యం

2

### విచారణ జరిపిస్తాం



మెరీడియన్ స్కూల్‌పై బాధితుల నుంచి ఫిర్యాదు అందినట్లు రంగారెడ్డి జిల్లా డీఈఓ సుశీందర్‌రావు తెలిపారు. మెరీడియన్ స్కూల్‌పై ఫిర్యాదు వచ్చిన విషయంపై నేడు ప్రతినిధి డీఈఓను వివరణ కోరగా.. ఫిర్యాదు అందిందని మంగళవారం ఎంఈఓతో విచారణ జరిపిస్తున్నట్లు వివరించారు. మూడు రోజుల క్రితం అందిన ఫిర్యాదుపై ఎందుకు చర్యలు చేపట్టలేదని వివరణ కోరగా.. స్థానిక ఎంఈఓను పంపించి విచారణ జరిపిస్తామని తెలపడం గమనార్హం. ఏదేమైనా కార్పొరేట్ మాఫియా అంటే డీఈఓలు సైతం జంకుతున్నట్లు ఈ వ్యవహారంతో అర్థమవుతున్నది.

2

# పవర్ షాక్

## విద్యుత్ ఛార్జీల పెంపు?

### ఇక సామాన్యుల జేబులకు చిల్లులే!

2



హైదరాబాద్, నేడున్యూస్: తెలంగాణ వాసులకు వరుసగా గుడ్ న్యూసులు చెప్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ఇప్పుడు బ్యాడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. తెలంగాణలో విద్యుత్ ఛార్జీలు పెంచేందుకు డిస్కంలు కసరత్తు షురూ చేశాయి. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గానూ.. తెలంగాణలో రూ.1200 కోట్ల మేర విద్యుత్ ఛార్జీల పెంపునకు.. ప్రభుత్వ అనుమతి కోరుతూ డిస్కంలు ప్రతిపాదనలు పంపాయి. హైటెన్షన్ కేటగిరీ విద్యుత్ ఛార్జీల పెంపు.. లోటెన్షన్ ఛార్జీల పెంపు పేరుతో డిస్కంలు ప్రతిపాదలు పంపించటం గమనార్హం. హైటెన్షన్ కేటగిరీకి ఛార్జీల పెంపుతో రూ.700 కోట్లు.. ఫిక్స్‌డ్ ఛార్జీల పెంపుతో రూ.100 కోట్లు కలిపి మొత్తం రూ.800 కోట్ల భారం ప్రజలపై పడనుంది. ఇదిలా ఉంటే.. మరో రూ.400 కోట్లను లోటెన్షన్ కేటగిరి విద్యుత్ వినియోగదారుల నుంచి ఫిక్స్‌డ్ ఛార్జీల పెంపుతో రాబట్టుకోనున్నట్టు ప్రతిపాదనల్లో డిస్కంలు పేర్కొన్నాయి.

# సెక్యులరిజం రాజ్యాంగంలో భాగమే

## మరోసారి తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగంలో లౌకిక వాదం భాగమేనని.. ఇప్పటికే ఎన్నో కేసుల్లో సుప్రీంకోర్టు ఎన్నోసార్లు స్పష్టం చేసింది. అయితే తాజాగా జరిగిన ఓ కేసు విచారణ సందర్భంగా మరోసారి అత్యున్నత న్యాయస్థానం దాన్ని గుర్తు చేసింది. రాజ్యాంగంలోని 42వ సవరణపై పిటిషనర్లు వాదనలు వినిపించగా.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలను తొలగించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన ధర్మాసనం.. అవి రాజ్యాంగంలో భాగమేనని మరోసారి తేల్చిచెప్పింది.



1976లో రాజ్యాంగాన్ని సవరించి 42వ రాజ్యాంగ సవరణ ద్వారా.. సెక్యులరిజం(లౌకిక వాదం), సోషలిస్ట్(సామ్యవాదం) అనే పదాలను చేర్చిన విషయం తెలిసిందే. అయితే రాజ్యాంగాన్ని రాసినప్పటి నుంచి ఈ పదాలు లేవని, వాటిని తొలగించాలని ఇప్పటికే ఎన్నోసార్లు.. ఎంతోమంది సుప్రీంకోర్టుకు ఎక్కారు. అయితే వాటన్నింటిపైనా గతంలోనే తీర్పులు వెలువరించిన అత్యున్నత న్యాయస్థానం.. సెక్యులరిజం, సోషలిస్ట్ అనే పదాలను తర్వాత చేర్చినా.. రాజ్యాంగంలో అవి ఇమిడి ఉన్నాయని తేల్చి చెప్పింది.

2

# మతోన్మాదంపై ఉక్కుపాదం

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- సైబర్ నేరాలపై నియంత్రణకు చర్యలు
- డ్రగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించండి
- పోలీసుల ఫ్లాగ్ డేలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నేడున్యూస్: దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయంటే పోలీసులే కారణమని తెలిపారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ప్రకటించారు.

4



# పవర్ అంబులెన్స్‌లు

- కరెంటు పోయిందా?.. 1912కు ఫోన్ కొట్టు
- వెంటనే స్పందించనున్న అత్యవసర సిబ్బంది
- ప్రత్యేక వాహనాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, నేడున్యూస్: నగరంలో విద్యుత్ అత్యవసర సేవల పునరుద్ధరణ కోసం సెంట్రల్ బ్రేక్ డౌన్ పటిష్టం చేశామని, ఇందు కోసం విద్యుత్ అంబులెన్స్‌లను ప్రారంభించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

2

# రూటు మార్చిన హైడ్రా

- మళ్లీ జేసీబీలకు పనిచెప్పిన హైడ్రా
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలే పరమావధిగా పనిచేస్తున్న హైడ్రా
- కాస్త రూట్ మార్చి వాటి శిథిలాలను తొలగించే పనిలో బిజీ

హైదరాబాద్, నేడున్యూస్: మహానగరంలో చెరువుల ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేతలపైనే కాకుండా వాటి శిథిలాల తొలగింపుపై కూడా హైడ్రా దృష్టి సారించింది. తొలుత నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట చెరువులో కూల్చివేసిన భవనాల వ్యర్థాల తొలగింపును చేపట్టిన హైడ్రా, పూర్తి స్థాయిలో అక్కడి శిథిలాలను తొలగించి ఆ చెరువునకు పునరుజ్జీవం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.

అందులో భాగంగా అక్కడి వ్యర్థాల్లో భవన నిర్మాణ యజమానులు వారికి అవసరమైన సామాగ్రిని తీసుకుపోగా, మిగిలిన శిథిలాలను జేసీబీల సహాయంతో లారీల్లో నగరం వెలుపలికి తరలిస్తోంది. ఎర్రకుంట ఎఫ్‌టీఎల్‌లో అక్రమంగా 5 అంతస్తుల్లో 3 భవనాలను నిర్మించారు. వాటిని గుర్తించిన హైడ్రా ఆగస్టు 14న కూల్చివేసింది. వ్యర్థాలను తొలగించని నిర్మాణదారుడికి నోటీసులిచ్చి ఎర్రకుంటలో గుట్టలుగా పడి ఉన్న వ్యర్థాలను తొలగించే పనులను ప్రారంభించింది. ఎర్రకుంట చెరువులో



## తొలిరోజు ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1

2

## మళ్లీ ఎన్‌కౌంటర్

ఐదుగురు నక్సల్స్ మృతి

2



# మళ్లీ ఎన్‌కౌంటర్

ఇటీవలి కాలంలో మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు నక్సల్స్ మృతి చెందారు. ఈ కాల్పుల్లో ఒక జవాన్ కూడా గాయపడ్డాడు. అతడ్ని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఇటీవలె ఇద్దరు భార్యాభర్తలైన మావోయిస్టులు పోలీసుల ముందు లొంగిపోగా.. అది జరిగిన కొన్నిరోజులకే ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. మరోవైపు.. ఇప్పటికే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇలాంటి సమయంలో ఆ రాష్ట్రంలో భారీ ఎన్‌కౌంటర్ జరగడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గడ్చిరోలి జిల్లాలోని కోప్రి అటవీ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ కమాండో టీమ్ కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ క్రమంలోనే జవాన్లకు మావోయిస్టులు ఎదురుపడగా.. కాల్పులు జరిపారు. వెంటనే స్పందించిన సీఆర్‌పీఎఫ్ జవాన్లు.. తిరిగి ఎదురు కాల్పులు ప్రారంభించారు. దీంతో జవాన్లు, నక్సల్స్ మధ్య భీకర కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఐదుగురు మావోయిస్టులు చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలోనే మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో.. ఒక జవాన్‌కు గాయాలు అయ్యాయి. వెంటనే అతడ్ని నాగ్‌పూర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.
గడ్చిరోలిలో మావోయిస్టుల సంచారం ఎక్కువైంది అని వచ్చిన సమాచారం ఆధారంగా సీఆర్‌పీఎఫ్ టీమ్.. కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే ఇటీవలె ఇద్దరు నక్సలైట్ దంపతులు మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోయారు. వారిపై ఉన్న రూ.8 లక్షల రివార్డు తీసుకున్నారు. లొంగిపోయిన వారిని 37 ఏళ్ల అసిన్ రాజారామ్ కుమార్ అలియాస్ అనిల్.. అతని భార్య 28 ఏళ్ల అంజు సుళ్య జాలే అలియాస్ సోనియాగా పోలీసులు గుర్తించారు. రాజారామ్ కుమార్ ఒడిశాలోని మావోయిస్టుల ప్రెస్ టీమ్‌లో ఏరియా కమిటీ సభ్యుడు అని పోలీసులు వెల్లడించారు. అయితే అతడు హర్యానాలోని నర్వానా గ్రామానికి చెందినవాడు కాగా.. హిమాచల్‌ప్రదేశ్ రాజధాని సిమ్లా సమీపంలోని ఓ ప్రాంతంలో నకిలీ గుర్తింపుతో నివసిస్తున్నాడు.

# సెక్యులరిజం రాజ్యాంగంలో భాగమే

1973లో కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో.. లౌకిక, సామ్యవాద అనే పదాలు రాజ్యాంగంలో భాగమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఆ తర్వాత రాజ్యాంగ సవరణ చేసి.. వాటిని చేర్చారు. అయితే దీనిపై ఎన్నిసార్లు సుప్రీంకోర్టు ఇదే వ్యాఖ్యలు చేసినా మళ్లీ మళ్లీ పిటిషన్లు దాఖలు అవుతూనే ఉన్నాయి. తాజాగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు మరోసారి అదే తేల్చి చెప్పింది.
రాజ్యాంగ పీఠిక నుంచి సెక్యులర్, సామ్యవాద పదాలను తొలగించాలని కోరుతూ బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి సహా పలువురు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ పీవీ సంజయ్ కుమార్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పిటిషనర్, లాయర్ విష్ణు శంకర్ జైన్ వాదనలు వినిపించారు. 1976లో రాజ్యాంగానికి చేపట్టిన 42వ సవరణపై అప్పటి పార్లమెంట్‌లో చర్చ జరగలేదని తెలిపారు. దానికి స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలకు వివిధ వివరణలు ఉన్నాయని.. వాటిని వేర్వేరుగా అన్వయించుకుంటున్నారని వెల్లడించారు. అదే సమయంలో గతంలో ఎన్నోసార్లు ఇవి రాజ్యాంగంలోని ప్రాథమిక భాగాలుగా కోర్టులు చెప్పాయని గుర్తు చేశారు.
సోషలిజం అంటే.. అందరికీ సమాన అవకాశాలు ఉండాలని.. అది సమానత్వాన్ని ప్రతిబింబిస్తుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. దీన్ని మరో రకంగా చూడకూడదని.. అప్పుడు వేరే అర్థం కూడా వస్తుందని వెల్లడించారు. ఇక ఇదే విషయం సెక్యులర్ విషయంలోనూ అంతే అంటూ వ్యాఖ్యానించారు. ఇక వాదనలు వినిపించిన మరో లాయర్ అశ్వినీ ఉపాధ్యాయ్.. ఈ 42వ రాజ్యాంగ సవరణ అమల్లోకి వచ్చే నాటికి అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ.. దేశంలో ఎమర్జెన్సీ విధించిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే దానికి స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. భారత్ లౌకిక దేశంగా ఉండాలని మీరు అనుకోవడంలేదా అంటూ సూటిగా ప్రశ్నించారు.
దీనిపై స్పందించిన విష్ణు శంకర్ జైన్.. భారత్ లౌకిక దేశంగా ఉండకూడదని తాము అనడం లేదని.. అయితే ఆ సవరణను మాత్రమే సవాల్ చేసినట్లు పేర్కొన్నారు. రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలు చేర్చడం వల్ల పాండోరా బాక్స్‌ను తెరిచినట్లు అయిందని.. అయితే అధి భవిష్యత్తులో ప్రజాస్వామ్యం అనే పదాన్ని కూడా తొలగించవచ్చని వారు అనుమానం వ్యక్తం చేశారు.
ఆ తర్వాత వాదనలు వినిపించిన సుబ్రహ్మణ్య స్వామి.. రాజ్యాంగ పీఠికలో 1949 నవంబర్ 26వతేదీ ఉండటం తప్పని తాను నిరూపిస్తానని తెలిపారు. భారత రాజ్యాంగ పీఠిక రెండు భాగాలుగా ఉండొచ్చు.. కానీ సెక్యులరిజం, సోషలిజం అనే పదాలు చేర్చడానికి దేశ ప్రజలు అంగీకరించారని చెప్పడం సరికాదని అన్నారు. పీఠిక రెండు భాగాల్లో ఒక దానిని తేదీతో, మరో దానికి తేదీ లేకుండా ఉంచవచ్చని సుబ్రహ్మణ్య స్వామి పేర్కొన్నారు. ఈ వాదనలపై స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. సంబంధిత పత్రాలను పిటిషనర్లు సమర్పిస్తే వాటిని పరిశీలిస్తామని చెప్పారు. కానీ దీనిపై నోటీసులు జారీ చేయడానికి మాత్రం బెంచ్ అంగీకరించలేదు. అనంతరం విచారణను వచ్చే నెల 18వ తేదీకి వాయిదా వేశారు.



# పవర్ అంబులెన్స్‌లు

సోమవారం ఈ వాహనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**అంబులెన్స్ తరహా సేవలు**

హైదరాబాద్ మహా నగరంలో విద్యుత్ సరఫరా లో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెను వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సెంట్రల్ బ్రేక్ డౌన్ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు.

**డివిజన్ ఒక విద్యుత్ అంబులెన్స్**

హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్ లు ఉన్నాయని, ప్రతి డివిజన్ కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారని భరోసా ఇచ్చారు. ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్తో సిద్ధంగా ఉంటారని తెలిపారు. ప్రతి వాహనము లో థర్మో విజన్ కెమెరాలు, పవర్ రంపము మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ అవసరమైన అన్ని భద్రతా పరికరాలు ఉంటాయన్నారు. ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్ వంటి అన్ని భద్రతా పరికరాలు ఉంటాయని చెప్పారు. వాహనాలు ట్రాన్స్ఫార్మర్లను లాగ కలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని, ఫలితంగా సిబ్బంది వాటిని తక్కువ సమయంలో తరలించడానికి మరియు మార్చడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. టీజీఎఐఎంఎస్ యాప్ అత్యవసర ప్రదేశాన్ని గుర్తించడంలో సహాయపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సిబ్బంది అవసరమైన ప్రదేశానికి వేగంగా చేరుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. వినియోగదారులకు వేగంగా, మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, ఈ వాహనాలు దిగ్విజయంగా సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను అన్నారు. సీఎండీలు ముషారఫ్ అలీ , వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చుక్కలనంటేలా బంగారం ధర



మరో పది రోజుల్లో దంతేరాస్ పర్వదినం రానున్న నేపథ్యంలో బంగారం, వెండి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్ల బంగారం తులం ధర రూ.750 వృద్ధి చెంది మరో జీవిత కాల గరిష్టం రూ.80,650 పలికింది. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత గల తులం బంగారం ధర రూ.79,900 వద్ద ముగిసింది. మరోవైపు కిలో వెండి ధర సైతం ఒకే రోజు రూ.5000 పుంజుకుని పైపైకి దూసుకెళ్తోంది. వరుసగా నాలుగో రోజు కిలో వెండి ధర రూ.5000 వృద్ధితో రూ.99,500లకు చేరుకున్నది. శుక్రవారం కిలో వెండి ధర రూ.94,500 వద్ద ముగిసింది.
పారిశ్రామిక రంగాల నుంచి డిమాండ్ రావడంతోపాటు బంగారానికి గిరాకీ పెరగడంతో వెండి ధర కూడా చుక్కలనంటుతోంది. ఇక 99.5 స్వచ్ఛత గల బంగారం తులం ధర సైతం రూ.750 పెరిగి రూ.80,250 వద్ద స్థిర పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబర్ కాంట్రాక్ట్స్ డెలివరీ తులం బంగారం ధర రూ.493 వృద్ధి చెంది రూ.78,340 వద్ద ముగిసింది. కిలో వెండి ధర రూ.2,822 పెరిగి రూ.98,224లకు చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి ధర 34 డాలర్ల మార్కుకు చేరుకున్నది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ లో ఔన్స్ బంగారం ధర 2744.30 డాలర్లు పలికింది. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల వల్లే ఇన్వెస్టర్లు బంగారం, వెండి వైపు మళ్లుతున్నారని ఇన్వెస్టర్లు చెబుతున్నారు.

# తొలిరోజు ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 మెయిన్స్

రాష్ట్రంలో 563 పోస్టుల భర్తీ కోసం నేడు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మధ్యాహ్నం పన్నెండున్నర నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించిన అధికారులు, 1:30 గంటలకు గేట్లు మూసివేశారు. ఆలస్యంగా వచ్చిన పలువురిని ఎగ్జామ్ రాసేందుకు అనుమతించలేదు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరిగాయి. ఇవాళ్టి నుంచి 27వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఎగ్జామ్ సెంటర్ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.
పరీక్షలను వాయిదా వేయాలని ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని 46 పరీక్ష కేంద్రాల వద్ద ఆయా కమిషనర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు.
163 సెక్షన్ విధించడంతో పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల దూరంలో ఐదుగురికి మించి ఉండేందుకు వీల్లేదు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఒక ఎస్సై ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుల్ సహా మొత్తం ఆరుగురు కానిస్టేబుళ్లు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఎగ్జామ్ రూమ్, పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించారు. పరీక్షలకు సంబంధించి రోజూ ప్రశ్నపత్రాలు, జవాబుపత్రాలను జీపీఎస్ ట్రాకింగ్ అమర్చిన వాహనాల్లో తరలించేలా ఏర్పాట్లు చేశారు. దీంతో నిర్దేశిత మార్గాల్లోనే ఆ వాహనాలు ప్రయాణించేలా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.

**గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిబంధనలు ఇవే**

- గ్రూప్- 1 అభ్యర్థులను డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ (డీఎఫ్ఎండీ)లతో తనిఖీ చేశాకే పరీక్షకు అనుమతిస్తున్నారు.
- హాల్ టికెట్‌లో పేర్కొన్న సూచనలు పాటించాలని ఇప్పటికే టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.
- హాల్ టికెట్లు, ప్రశ్నపత్రాలను తుది నియామకాలు పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించింది.
- ఇన్విజిలేటర్లు సైతం కచ్చితంగా పాటించాలంటూ పలు మార్గదర్శకాలను జారీ చేసింది.
- అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ రంగు బాల్ పాయింట్ పెన్, పెన్సిల్, రబ్బరు, హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలి.

ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలి.
బొమ్మలు పెన్సిల్ లేదా పెన్‌తో వేయాలి. జెల్, స్కెచ్‌పెన్‌లు వంటివి వాడకూడదు.
తొలి రోజు నుంచి చివరి రోజు వరకు ఒకే హాల్ టికెట్‌ను మాత్రమే ఉపయోగించాలి.

- హాల్ టికెట్ మార్చి తీసుకొస్తే అనుమతించరు.
- హాల్ టికెట్‌పై పేర్కొన్న స్థలంలో రోజూ అభ్యర్థితో పాటు ఇన్విజిలేటర్ కూడా సంతకం చేయాలి.
- జవాబులు రాసేందుకు ఆన్సర్ బుక్‌లెట్ ఇస్తారు. అదనపు పత్రాలు ఇవ్వరు.
- అభ్యర్థి ఎంపిక చేసుకున్న లాంగ్వేజ్ (జనరల్ ఇంగ్లీష్ మినహా)లోనే ఆన్సర్స్ రాయాలి.
- వేర్వేరు భాషలో రాస్తే ఆ జవాబు పత్రాలను టీజీపీఎస్సీ అనర్హమైనవిగా ప్రకటిస్తుంది.
- దివ్యాంగ అభ్యర్థుల హాల్ టికెట్లపై స్క్రైబ్ (పరీక్ష రాయడానికి సహాయకులు) విషయాన్ని ప్రత్యేకంగా వివరించడంతో పాటు వీరి కోసం ప్రత్యేకంగా 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.
- దివ్యాంగ అభ్యర్థులకు అదనంగా గంట సమయాన్ని కేటాయిస్తారు. వీరు సదరం ధ్రువపత్రం తీసుకురావాలి.

## మేం జోక్యం చేసుకోలేం

గ్రూప్ 1 పరీక్షలను నిలుపుదల చేయాలంటూ దాఖలైన పిటిషన్లపై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాష్ట్ర హైకోర్టు మధ్యంతర ఆదేశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఇవాళ విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ ముగిస్తూ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. తమ తుది తీర్పునకు లోబడే నియామకాలు జరపాల్సి ఉంటుందని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో స్పష్టంగా చెప్పిందన్న సీజేఐ, అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్న సమయంలో జోక్యం చేసుకోవడం భావ్యం కాదని వ్యాఖ్యానించారు. దాదాపు 14 సంవత్సరాల తర్వాత గ్రూప్ 1 పరీక్ష జరుగుతోందని, 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాత తొలిసారి పరీక్ష జరుగుతోందని అభ్యర్థుల తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో 29 తీసుకువచ్చిందని, ఆ కారణంగా వేల మంది పరీక్షకు దూరం అయ్యారని, వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వారు కూడా ఉన్నారని తెలిపారు. తమకు కూడా పరీక్ష నిర్వహించాలని, అందుకు అనుగుణంగా మధ్యంతర ఆదేశాలు ఇవ్వాలని సిబల్ కోరారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి సమాధానం ఇచ్చారు.
ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ : గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, హైకోర్టు తుది తీర్పునకు లోబడి తదుపరి చర్యలు ఉండాలని ఆదేశాల్లో ఉందని, అందుకు అనుగుణంగానే తాము గ్రూప్ 1 పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి చెప్పారు.




# మెరీడియన్ దందా

కొందరు విద్యార్థులు ఫీజులు సకాలంలో చెల్లించలేదని ఆరోపిస్తూ.. విద్యార్థులను క్లాస్ బయట నిలుచోబెట్టి వేధించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా రూ.లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న మెరిడీయన్ స్కూల్ .. జరిమానా విషయంలోనూ ఏ మాత్రం తగ్గేదేలే.. అన్నట్లుగా రూ.వేలల్లో జరిమానా వసూలు చేస్తూ రశీదులను ఇస్తున్నది. ఇదేమని ప్రశ్నిస్తే టీసీ తీసుకుని వెళ్తారా? లేదంటే మీ పిల్లలను ఇక్కడే చదివించుకుంటారా? నిర్ణయించుకోండి? అంటూ పేట్రేగిపోతున్నట్లు బాధితులు వాపోతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు అయ్యిందో లేదో ఫీజు చెల్లించడంలో ఆలస్యమైందని స్కూల్ మాఫియా రూ.వేలల్లో జరిమానాలు విసూలు చేస్తున్నది. రాజకీయ, ఆర్థిక, అంగ బలం తోడవ్వడంతో ఎడ్యుకేషన్ మాఫియాను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏమీ చేయలేకపోతున్నదనే విమర్శలు ఊపందుకున్నాయి.

**రూ.వందల కోట్లు ఆదాయం**

కార్పొరేట్ హంగులను చూపిస్తూ కొన్ని స్కూళ్లు రూ.వందల కోట్లలో ఆదాయం పొందుతున్నాయి. ఇటీవల కొండాపూర్‌లోని ఓ స్కూల్‌ను ఏకంగా రూ.800 కోట్లకు విక్రయించారనే పుకార్లు షికారు చేశాయి. ఈ క్రమంలోనే మెరిడీయన్ స్కూల్ యాజమాన్యం సైతం పేట్రేగిపోతూ అమాయక విద్యార్థుల మనస్సుల్లో విషబీజాలు నాటుతూ ఫీ దోపిడీకి పాల్పడుతుండం ఆందోళన కలిగించేదిగా మారింది. సీబీఎస్‌సీ సిలబస్ పేరిట కొన్ని స్కూళ్లు బరితెగిస్తున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో డీఈఓలు ఆయా స్కూళ్లు, కాలేజీలకు పీఆర్‌ఓలు అన్నట్లుగా ఊడిగం చేశారనే విమర్శలున్నాయి. గతంలో పనిచేసిన రంగారెడ్డి జిల్లా డీఈఓ కార్పొరేట్ స్కూళ్లపై ఫిర్యాదులు అందిన క్షణాల్లోనే సంబంధిత స్కూల్ యాజమాన్యాలకు ఫిర్యాదు దారుల ఫోన్ నెంబర్లతో సహా ఇచ్చిన ఫోకల్ పోస్టింగ్‌లో సెటిల్‌అయ్యారనే విమర్శలున్నాయి. ప్రధానంగా విద్యా వ్యాపారం కొనసాగిస్తూ అడ్డదారిలో రూ.వేల కోట్లు ఆర్జిస్తున్న స్కూళ్ల యాజమాన్యాలపై ఈడీ రైడ్స్ చేయాలనే డిమాండ్ ఊపందుకున్నది. ఏదేమైనా ప్రైవేట్ ఫీ దోపిడీపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించని పక్షంలో ప్రభుత్వానికి చెడుపేరు రావడం ఖాయమని చెప్పవచ్చు.


# పవర్ షాక్

డిస్కంలు ప్రభుత్వానికి పంపించిన ప్రతిపాదనలను బట్టి చూస్తుంటే.. రేవంత్ రెడ్డి సర్కార్ త్వరలోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం లేకపోలేదు. ఒకవేళ రేవంత్ రెడ్డి సర్కార్ డిస్కంలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. విద్యుత్ ఛార్జీలు పెరిగి.. సామాన్యుల జేబులకు చిల్లులు పడటం ఖాయంగా కనిపిస్తోంది. దీంతో.. తెలంగాణవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగి ధరలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంగా.. ఇప్పుడు విద్యుత్ ఛార్జీల పెంపు గుదిబండగా మారనుంది.
అయితే.. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రజలపై కోట్ల రూపాయల భారం మోపాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోందని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. డిస్కంలు పంపించిన విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనను తిరస్కరించాలని కోరుతూ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను బీఆర్ఎస్ నేతలు కోరారు.
మరోవైపు.. ఒకేసారి ప్రజలపై ఇంత భారం మోపడం దారుణమని కేటీఆర్ తన వాదన వినిపించారు. సర్కార్ అనాలోచిత నిర్ణయాలతో వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగం వరకు అన్నీ సంక్షోభంలో కూరుకుపోయాయని కేటీఆర్ ఆరోపించారు. పారిశ్రామిక రంగానికి చెందిన అన్ని కేటగిరీలకు ఒకే ధర నిర్ణయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని.. దీని వల్ల ఎంఎస్ఎంఈలపై తీవ్ర భారం పడనుంది. ఫిక్స్‌డ్ ఛార్జీల పేరుతో గృహ వినియోగదారులపై భారం మోపటం సరికాదని కేటీఆర్ చెప్పుకొచ్చారు.
విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర విద్యుత్ సంస్థలు దాఖలు చేసిన 9 పిటిషన్లపై ఈఆర్సీ బహిరంగ విచారణ చేపట్టింది. మండలి ఛైర్మన్ శ్రీరంగారావుతో పాటు సభ్యులైన ఎండీ మనోహర్ రాజు, కృష్ణయ్య పదవీకాలం అక్టోబర్ 29వ తేదీతో ముగియనుంది. దీంతో.. వాళ్ల పదవీకాలం ముగిసేలోపే ఈఆర్సీ కీలక నిర్ణయాలు తీసుకుంటుందనే ప్రచారం జరుగుతోంది. అయితే డిస్కంల ప్రతిపాదనలకు రేవంత్ రెడ్డి సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే మాత్రం.. నవంబర్ ఒకటో తారీఖు నుంచే ఛార్జీల మోత మోగే అవకాశం ఉంది.



# రూటు మార్చిన హైడ్రా

హైడ్రా వ్యర్థాల తొలగింపుతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సహజ సిద్ధంగా ఏర్పడ్డ చెరువులను రాబోయే తరానికి, అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దాలి. ఆక్రమణలకు గురైన ల్యాండ్‌ను స్వాధీనం చేసుకుని సరస్సుల్లా మార్చాలి. ఈ లక్ష్యాలతో నూతన తరహాలో జలవనరులకు పునరుజ్జీవం కల్పించేందుకు హైడ్రా కసరత్తులు ప్రారంభించింది. ముందుగా చెరువులు ఎందుకు? అనే చిన్న ప్రశ్నతో చర్చను ప్రారంభించింది. నీటి పారుదల శాఖ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారులతో పాటు వాలంటరీ ఆర్గనైజేషన్స్ పరిశోధన, నిపుణులతో కమిషనర్ ఏ.వి.రంగనాథ్ విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతున్నారు.
అప్పట్లో చెరువులే వేరు : 50 ఏళ్ల క్రితం నగరంలోని అనేక చెరువులు వ్యవసాయానికి ఎంతగానో ఉపయోగపడేవి. సిటీగా రూపాంతరం చెంది పొలాలన్నీ కాలనీలయ్యాయి. హయత్‌నగర్, గౌరెల్లి, ప్రతాపసింగారం, తూంకుంట, నార్సింగి వంటి పలు చోట్ల పంట పొలాలు కనిపిస్తున్నప్పటికీ అవి బోరు బావులపై ఆధారపడినవి. నగర జనాభా రోజురోజుకూ పెరగడంతో చెరువులు మురుగు కూపాలుగా మారాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిండుగా మురుగునీటిని నిల్వ చేయడం అవసరమా? అనే అంశంపై ఇప్పుడు బాగా చర్చ జరుగుతోంది.
Zదాహరణకు ఎఫ్టీఎల్ పరిధిలోని ల్యాండ్‌ను స్వల్పంగా వాలు ఉండేట్టు చదును చేయాలి. బండరాళ్లు, గుట్టలున్న చోట దీవులను ఏర్పాటు చేయాలి. చెరువులోకి వచ్చే మురుగు నీటిని వలయం లాంటి నాలాలోకి పంపించి ఎస్టీపీలో శుభ్ర పరచాలి. లేకపోతే బెంగళూరులో మాదిరి వేర్వేరు దశల్లో ఫిల్టరింగ్ సిస్టంను ఏర్పాటు చేసి శుద్ధి చేయొచ్చు. అలుగు అంచు వరకు నిల్వ చేయాల్సిన పనేలేదు. అలా చేస్తే తటాకం ప్రాణం పోసుకుంటుందని ఇటీవల జరిగిన మీటింగ్‌లో నిపుణులు చర్చించారు. భారీ వర్షాలతో వరద ఉద్ధృతితో నాలాలు నిండుకుంటాలా మారిపోతున్నాయి. కీలక మలుపుల వద్ద ఆక్రమణలను తొలగించి, అవసరమైన చోట లోతును పెంచడం వంటి చర్యలతో నాలాల్లో ఉద్ధృతను నియంత్రించవచ్చని హైడ్రా అధికారులు భావిస్తున్నారు.



# విఘ్నరాజాలో ఏం జరుగుతోంది?

- ఒక మిల్లు బియ్యం మరో మిల్లుకు తరలింపు?
- 2023-24 రైస్ రికవరీలోనూ అంతులేని అవినీతి?
- అక్రమాలకు సహకరిస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు?
- జిల్లాకు చెడుపేరు తెస్తున్న రేషన్ బియ్యం మాఫియా

**వనపర్తి క్రైమ్, నేడున్యూస్: ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోటా కోసం అక్రమాలకు పాల్పడుతున్నారు. జాతీయ పంపిణీ పథకం ద్వారా జిల్లాలో పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం దళారుల నుంచి కొనుగోలు చేసి తిరిగి ప్రభుత్వానికి అప్పచెప్పుతున్న వైనం మరోమారు వెలుగులోకి వచ్చింది.**






కొంతమంది మిల్లర్లు చేస్తున్న అక్రమాలకు అదుపు లేకుండా పోతుంది. అధికారులకు వ్యవహారం అంతా తెలిసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విస్మయం కలగజేస్తుంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన కోటా బియ్యాన్ని ఎలాగైనా పూర్తి చేయాలని ఫ్రస్టేషన్‌తో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. మిల్లర్ల కోటాను భర్తీ చేసేందుకు వేరే మార్గం లేదన్నట్టుగా అధికారులు దిగజారి జిల్లాలో అక్రమ రేషన్ దందాకు వత్తాసు పలుకుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లా అధికారులు అక్రమాలకు పాల్పడుతున్న మిల్లులపై అడపాదడపా తనిఖీలు చేపడుతూ కేసులు నమోదు చేస్తున్నా.. ఆగని అక్రమాలు. ప్రభుత్వానికి కేటాయించాల్సిన ధాన్యాన్ని కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లపై ఆర్ఆర్ యాక్ట్ అమలు చేస్తున్నారు. జిల్లాలో మిల్లర్లు అవలంబిస్తున్న తీరుపై కలెక్టర్ సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో బియ్యం పంపిణీపై ప్రతినిత్యం పౌరసరఫరా శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మిల్లర్ల నుండి కోటా పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు.సీఎంఆర్, ఎఫ్‌సిఐకు చెల్లించాల్సిన బియ్యాన్ని అక్రమ మార్గాల్లో కొనుగోలు చేసి తిరిగి ప్రభుత్వానికి పంపిస్తున్నారని చెప్పేందుకు ఇటీవల స్పెషల్ బ్రాంచ్ పోలీసులు నమోదు చేసిన కేసులే సాక్ష్యం. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమాలకు పాల్పడుతున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**విఘ్నరాజాలో అక్రమ దందా?**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలోని కంచిరావుపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న విఘ్నరాజ రైస్‌మిల్ అక్రమ రేషన్ దందాకు అడ్డాగా మారిందని ఆరోపణలు గుప్పు మంటున్నాయి. అక్రమ మార్గంలో పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో కోటా పూర్తి చేయని కొన్ని మిల్లులకు ఆసరాగా నిలుస్తుంది. ప్రతి నెల దాదాపు రెండు నుంచి మూడు టన్నుల వరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి అవసరమైన మిల్లులకు పేరు మీద రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు సమాచారం. సోమవారం వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ పేరిట కంచిరావుపల్లిలోని విఘ్నరాజా రైస్ మిల్లు నుంచి ధాన్యాన్ని పంపించడం అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఈ ఘటనకు పాల్పడిన ఇరుమిల్లులపై అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. డిఫాల్టర్ మిల్లర్లపై కూడా అధికారులు ప్రేమ చూపించడం ఏమిటని పలువురు విమర్శిస్తున్నారు.

## నీటి సరఫరాలో అంతరాయం

ఖైరతాబాద్, నేడున్యూస్: హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లయి ఫేజ్-3 లోని 2375 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌కు లీకేజీ ఏర్పడింది. ఈ లీకేజీని అరికట్టడానికి మరమ్మతు పనులు చేయనున్నారు. వీటిని గురువారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు శుక్రవారం ఉదయం 6 గంటల వరకు చేపట్టనున్నారు. కావున ఈ 24 గంటలు కింద పేర్కొన్న రిజర్వాయర్ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో ఆటంకం ఏర్పడుతుంది. అంతరాయం ఏర్పడే ప్రాంతాలు... శాస్త్రిపురం, బండ్లగూడ, భోజగుట్ట, షేక్‌పేట్, ఆళ్లబండ, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, ప్రశాసన్‌నగర్, తట్టిఖానా, లాలాపేట్, సాహెబ్‌నగర్, ఆటోనగర్, సరూర్‌నగర్, వాసవి రిజర్వాయర్లు, సైనిక్‌పురి, మౌలాలి, గచ్చిబౌలి, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కావురిహిల్స్, స్నేహపురి, కైలాసగిరి, దేవేంద్రనగర్, మధుబన్, దుర్గానగర్, బుద్వేల్, సులేమాన్‌నగర్, గోల్డెన్‌హైట్స్, 9 నంబర్, కిస్మత్‌పూర్, గంధంగూడ, బోడుప్పల్, మల్లికార్జుననగర్, మాణిక్‌చంద్, చెంగిచెర్ల, భరత్‌నగర్, పీర్జాదిగూడ, పెద్దఅంబర్‌పేట్, ధర్మసాయి(శంషాబాద్)... తదితర ప్రాంతాలలో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. కావున వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచించారు.



## అర్జీలను వెంటనే పరిష్కరించాలి

రంగారెడ్డి బ్యూరో, నేడున్యూస్: ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ స్వీకరించారు.

## పోలీసులకు సలాం



కొత్తూరు, నేడున్యూస్: కరోనా ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా ముద్ర వేసుకున్న పోలీసులు కరోనా విజృంభిస్తున్న తరుణంలో అసలుసిసలైన బాద్యతలను నిర్వహించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమోని దేవేందర్ ముదిరాజ్ టీమ్ అభిప్రాయపడింది. దేశంలో ఎవ్వరూ చేయని ధైర్య సాహసాలను ఒక్క పోలీసులు మాత్రమే చేశారని, ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం తమ ప్రాణలను పణంగా పెట్టి మరీ రోడ్ల మీద విధులు నిర్వహించారని కాంగ్రెస్ పార్టీ వీరమోని దేవేందర్ ముదిరాజ్ టీమ్ స్పష్టం చేస్తుందన్నారు. కరోనా రెండో దశ పంజా విసురుతున్న తరుణంలో ఎంతో మంది బలైపోతున్నారని, కళ్ల ముందు ఎంతో మంది అభాగ్యులు అశువులు బాస్తున్నా చెక్కు చెదరని మనో ధైర్యంతో ముందడుగు వేసిన పోలీసుల, పోలీసుల సేవలు చిరస్మరణీయంగా మిగిలిపోతాయని వీరమోని దేవేందర్ ముదిరాజ్ అభివర్ణిస్తోంది అన్నారు . సాధారణ పోలీసులే కాకుండా ట్రాఫిక్ ను నియంత్రించే పోలీసులు కూడా ధ్వని, వాయు కాలుష్యాన్ని లెక్క చేయకుండా విధులు నిర్వహించడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని పేర్కొన్నారు.



## కేశవేణుకు శుభాకాంక్షలు

ఇబ్రహీంపట్నం నేడున్యూస్: నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కేశవేణు ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా పలువురు హార్దిక శుభాకాంక్షలు తలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, కార్పొరేటర్ బూరుగడ్డ నాగేశ్, బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పంట కాలవను కాపాడండి

### -తహశీల్దార్‌కి విజ్ఞప్తి

నాయుడుపేట, నేడున్యూస్: తిరుపతి జిల్లా నాయుడుపేట తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా తహశీల్దార్‌కు కార్మిక సంఘ నేత చాపల వెంకటేశ్వర్లు, న్యాయవాది చంద్రగిరి హరిబాబు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట మండలంలోని సర్వే నెం: 169లో
మందబైలు నుండి ప్రవహించే ఏటి కాలువ ఎల్‌ఏ సాగరం మీదుగా విన్నమాల పుదురు మీదుగా వెళుతుందని ఈ కాలవను బడా బాబులు కబ్జా చేసారని కబ్జా వల్ల తేలికపాటి వర్షాలు కురిస్తేనే ఎల్‌ఏ సాగరంలోని సాగు చేసుకున్న భూములు చెరువులను తలపిస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వెళుతున్న జాతీయ రహదారి నిర్మాణం వల్ల పంట కాలువ కనుమరుగైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



## పోలీసులు దిక్సూచి

### -కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి బ్యూరో, నేడున్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారు చేసిన విశేష సేవలను ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ, జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం ఉదయం స్మృతి పెరేడ్‌ను జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పోలీసులు నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హాజరయ్యి పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అదనపు ఎస్పీలు వెంకటరావు, రవి మనోహర చారి, తిరుమల రామకృష్ణ, సాయుధ దళం శ్రీనివాసరావు, డీఎస్పీలు గిరిధర ఎస్బి, వెంకటనారాయణ తిరుపతి, ప్రసాద్ చంద్రగిరి, రేణిగుంట, రామక్రిష్ణాచారి తిరుపతి ట్రాఫిక్, రవీంద్రారెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు పాల్గొని అమర వీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.



## కరపత్రం విడుదల

షాద్‌నగర్, నేడున్యూస్: ప్రజా సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై అక్టోబర్ 29న డివిజన్ స్థాయి సెమినార్ మినీ యూనివర్సల్ హాల్‌లో జరుగుతుందని.. ఈ సెమినార్‌కు వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే ప్రజా సంస్థల చైర్మన్‌తో పాటు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కలకొండ కాంతయ్య బాల మల్లేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అతిథులుగా హాజరవుతున్నారు. కార్యక్రమంలో సిపిఐ చౌదరిగూడ మండల కార్యదర్శి వెంకటేష్, సిపిఐ కొందుర్గు మండల కార్యదర్శి నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం నాయకులు రమేష్ యాదవ్, రాజు నాయక్, కృష్ణ, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలను నియంత్రించాలి

### -బల్దియా బాస్ ఇలంబర్తి ఆదేశం

గ్రేటర్ హైదరాబాద్ బ్యూరో, నేడున్యూస్: అక్రమ నిర్మాణాలను నియంత్రించడంపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా బాస్ అధికారులను ఇలంబర్తి ఆదేశించారు.బల్దియా ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ఇలంబర్తి పాల్గొని పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి చర్యలు తీసుకుంటామని వారికి భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజలకు సాయం అందిచడమే ప్రజావాణి ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి హెచ్‌ఓడీలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ప్రజావాణిలో ఎక్కువగా టౌన్ ప్లానింగ్ విభాగంనకు సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని, అక్రమ నిర్మాణాలు పూర్తిగా నియంత్రించేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. డీసీలు, సెక్షన్ ఆఫీసర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో ప్రతి నెల సమీక్ష సమావేశం నిర్వహించి, ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి? నిబంధనల మేరకు ఎన్నింటికి నోటీసులు జారీ చేశారు? ఏం యాక్షన్ తీసుకున్నారు? తదితర విషయాలపై సమీక్షించాలని సీపీకి సూచించారు.
సమీక్షకు సంబంధించిన మినిట్స్ చేయాలని, అట్టి మినిట్స్ నివేదికను తనకు అందజేయాలని ఆదేశించారు. డీసీ స్థాయిలో ఫిర్యాదులను పరిశీలించి తప్పని సరిగా యాక్షన్ తీయిసుకుని పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు రఘుప్రసాద్, యాదగిరిరావు పాల్గొన్నారు.







## జలమండలి ఎండీ పర్యటన

ఖైరతాబాద్, నేడున్యూస్: సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ హైదరాబాద్ లక్ష్యంగా జలమండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో చేస్తున్న సీవరేజ్ పనుల్ని ఎండీ అశోక్ రెడ్డి తనిఖీ చేశారు. ఓ అండ్ ఎం డివిజన్-4 పరిధిలోని గౌలిగూడ, కింగ్ కోఠి ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. గౌలిగూడలో వినియోగదారులకు కలుషిత నీరు సరఫరా అవుతుందని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో పొల్యూషన్ ఐడెంటిఫికేషన్ మిషన్ సాయంతో సమస్యను గుర్తించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ యంత్రం పనితీరును ఎండీ పరిశీలించారు. కలుషిత నీటి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఇదే ప్రాంతంలో పర్యటించిన ఎండీ.. అక్కడ నిరుపయోగంగా ఉన్న చేతి పంపును గుర్తించి, దాన్ని స్పెషల్ డ్రైవ్‌లో ఇంజెక్షన్ బోర్‌వెల్‌గా మార్చాలని ఆదేశించారు. ఇంజెక్షన్ బోర్‌వెల్‌గా మార్చడానికి ఇలాంటి నిరుపయోగంగా ఉన్న మరిన్ని బోర్‌వెల్‌లను గుర్తించాలని పేర్కొన్నారు. కొత్తగా నిర్మిస్తున్న భవనాలకు, బహుళ అంతస్థుల నిర్మాణాలకు సీవరేజ్ కనెక్షన్లు నిర్మించుకునేందుకు నోటీసులు జారీ చేయాలని అధికారులకు సూచించారు.
అనంతరం సుల్తాన్‌బజార్‌లో డీసిల్టింగ్ పనుల్ని పరిశీలించారు. మ్యాన్‌హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలను (సిల్ట్)ను ఎప్పటికప్పుడు సిల్ట్ కార్టింగ్ వాహనాల ద్వారా తరలించాలని సూచించారు. వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, వసతి గృహాలు తదితర యజమానులకు సిల్ట్ ఛాంబర్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. ఆ సూచనలు పాటించని పక్షంలో.. వారికి నోటీసులు జారీ చేయాలన్నారు.

## మతసామరస్యానికి నిదర్శనం



షాద్‌నగర్, నేడున్యూస్: తెలంగాణ సంస్కృతి మతసామరస్యానికి నిదర్శనమని, భిన్నత్వంలో ఏకత్వంలో ఇక్కడి ప్రజలు తమ ఇష్టదైవాలను కొలుస్తూ మొక్కులు తీర్చుకుంటారని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని హజరత్ సయ్యద్ అబ్బాషా ఖాద్రీ చిస్తీ ఉర్ఫియాత్ పీర్ గయాబ్ షా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం మాట్లాడారు. దర్గా ఉర్సు ఉత్సవాలలో భాగంగా బాబాకు గంధం సమర్పించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎలికట్ట గ్రామమాజీ సర్పంచ్ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, వార్డు సభ్యులు అశోక్ గౌడ్, దర్గా ఉర్సు నిర్వాహకులు అన్వర్, అజ్జు, అబ్బు, నరేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

## అమరవీరుల దినోత్సవం

### -పాల్గొన్న మంత్రి ఆనం

నెల్లూరు బ్యూరో, నేడున్యూస్: దేశ ప్రజల రక్షణలో ప్రాణ త్యాగం చేసిన పోలీస్ మహనీయులకు నివాళి అర్పిస్తూ, వారి కుటుంబాలకు అందరం తోడుగా ఉన్నామని తెలియజేసే మహత్తర మైన రోజే పోలీసు అమరవీరుల దినోత్సవమని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సంస్మరణ స్థూపం వద్ద విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పోలీసు లాంఛనాలతో ఘన నివాళి అర్పించారు. సన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, శ్రీనివాసరావు పాల్గొన్నారు.





## విద్యార్థులకు అవగాహన

ఆదిబట్ల, నేడున్యూస్: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఆదిభట్ల పీఎస్‌లో నాదర్‌గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు పోలీసుస్టేషన్ గురించి సీఐ రాఘవేందర్‌రెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐలు వెంకటేష్, రాజు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మూసీపై పూటకో మాట

### సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్

హైదరాబాద్ : మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పలు సందర్భాల్లో.. పలు వేదికల్లో మూసీపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను హరీశ్‌రావు గుర్తు చేశారు.
మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ. లక్షా 50 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జులై 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సెప్టెంబర్ 6న సీఎం చేతుల మీదుగా విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్‌లోనూ.. రూ. లక్షా 50వేల కోట్లు అంటే సుమారు 18 బిలియన్ల డాలర్లతో ఐదేండ్లలో మూసీ రివర్ ఫ్రంట్ రీడెవలప్‌మెంట్ కొరకు ఖర్చు చేస్తున్నట్లుగా పేర్కొన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు.
మొన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ రూ. లక్షా 50 వేల కోట్లు ఎవరన్నారంటూ రేవంత్ ఆవేశంతో ఊగిపోయారు. పూటకో తీరుగా మాట్లాడుతున్న మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది. బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు డీపీఆర్ లేకుండా రూ. లక్షా 50వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుంది. మూసీ రిజువినేషన్ అండ్ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రజాధనం లూటీ చేయాలనే మీ కుట్రలను బట్టబయలు చేస్తాం. మీ నిరంకుశ విధానాలను అడుగడుగునా ఎండగడతాం. తెలంగాణ ప్రజల తరుపున నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

## లద్దాఖ్ సరిహద్దులో భారత్, చైనా ఉమ్మడి గస్తీ

న్యూఢిల్లీ : తూర్పు లద్దాఖ్ సరిహద్దులో వాస్తవాధీన రేఖ వెంబడి సంయుక్తంగా గస్తీ నిర్వహించడానికి భారత్, చైనా దేశాలు ఒప్పందానికి వచ్చాయి. భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. మిగిలిన సమస్యలపై కూడా గతకొన్ని వారాలుగా చర్చలు జరుగుతున్నాయని తెలిపారు.
డెస్పాంగ్, డెమ్‌చోక్ ఏరియాల్లో ఈమేరకు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. బ్రిక్స్ సదస్సుకు రష్యా నగరం కజన్‌కు భారత ప్రధాని నరేంద్రమోడీ బయలుదేరడానికి ఒక రోజు ముందు ఈ ఒప్పందం కుదరడం విశేషం. బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని అనధికారికంగా తెలుస్తోంది.




## చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి

- దక్షిణ కొరియాలో మంత్రుల బృందం పర్యటన
- సియోల్‌లో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను సందర్శించిన బృందం

తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం దక్షిణ కొరియాలో పర్యటిస్తోంది. సియోల్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ జీహెచ్ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను ఈ బృందం సందర్శించింది.
ఈ కేంద్రంలో రోజుకు 1000 టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి, విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగర పాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై ఏమాత్రం దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. మరో పదేళ్లలో భూ ఉపరితలం నుంచి పూర్తిగా తొలగించి, భూగర్భంలో అతి పెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్ పని తీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం అక్కడకు వెళ్లింది. ఈ విధానాన్ని ఇక్కడ అమలు చేసే అవకాశాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా హైదరాబాద్, సియోల్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తెలిపారు. సియోల్‌లో సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి, నగరంలోని 4 వైపులకు తరలిస్తున్నారని వివరించారు. అదే మన హైదరాబాద్‌లో దాదాపు 8 వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి ఒకే వైపునకు తీసుకెళ్తున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సియోల్‌లో మాదిరిగానే నగరం చుట్టూ 4 ప్రదేశాలను గుర్తించినట్లు వెల్లడించారు. ఇలా నాలుగు వైపులకు తరలించడం ద్వారా రవాణా ఖర్చులు కలిసొస్తాయని స్పష్టం చేశారు.
హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీనదిని ప్రక్షాళన చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# మతోన్మాదంపై ఉక్కుపాదం

విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం రేవంత్ నివాళులు అర్పించారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉండాలని, పండుగల నిర్వహణలో శాంతిభద్రతలను కాపాడడంలో అలసత్వం వద్దని సూచించారు. సైబర్ క్రైం ఛేదనలో తెలంగాణ విధానాన్ని కేంద్రం కూడా మెచ్చుకుందని గుర్తు చేశారు.

**రేవంత్ కీలక వ్యాఖ్యలు**

శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని అభినందించారు. రాష్ట్రంలో క్రైం రేటును నియంత్రించేందుకు ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంటోందని రేవంత్ వివరించారు. గంజాయి, డ్రగ్స్ కట్టడికి టీజీ న్యాబ్ ఏర్పాటు చేసామని గుర్తు చేసారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు.

**కఠినంగా ఉండాల్సిందే**

తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమని రేవంత్ ప్రశంసించారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన



వ్యక్తం చేసారు. పంజాబ్ రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం పెరిగిపోయిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్‌ను పూర్తిగా కంట్రోల్ చేసేందుకు టీజీఎన్ఏబీను ఏర్పాటు చేశామని గుర్తు చేసారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన ముఖ్యమంత్రి.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని వెల్లడించారు.

ఇదే సమయంలో రేవంత్ ప్రార్థనా మందిరాల పైన దాడులు చేస్తున్న వారిని హెచ్చరించారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని రేవంత్ ఆదేశించారు.



## ఆలయ పనులకు శంఖుస్థాపన

పెద్దఅంబర్‌పేట్, నేడున్యూస్: గౌడ సంఘం అధ్వర్యంలో అనాజ్‌పూర్‌లో చేపట్టిన కంఠమహేశ్వర సురాభాండేశ్వర స్వామి దేవాలయ శంఖుస్థాపన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు వర్కాల బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## లచ్చిరెడ్డికి విన్నపం

గ్రేటర్ హైదరాబాద్ బ్యూరో, నేడున్యూస్: సమస్యల పరిష్కారంలో భాగంగా తెలంగాణ జేఏసీ చైర్మన్ వీ.లచ్చిరెడ్డికి బల్దియా ఉద్యోగులు విన్నవించారు. ఈ మేరకు డీసీఏ కార్యాలయంలో బల్దియా పర్మినెంట్ ఉద్యోగుల పదోన్నతులు, క్యాష్‌లెస్ హెల్త్‌కార్డు సిఫార్సులు తదితర అంశాల గురించి జీహెచ్ఎంఈయూ ప్రధాన కార్యదర్శి డీ.నర్సింగ్‌రావు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ... బల్దియా ఉద్యోగుల పదోన్నతులు, హెల్త్‌కార్డుల గురించి జేఏసీ తరపున ప్రభుత్వానికి సిఫార్సులు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ తహశీల్దార్ల సంఘం అధ్యక్షుడు రమేష్‌ను కూడా ప్రతినిధులు కలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో జీహెచ్ఎంఈయూ ఉపాధ్యక్షుడు కే.శేఖర్, ఔట్‌సోర్సింగ్ విభాగం అధ్యక్షుడు వై.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో రీల్స్...

### ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు

హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైనట్టు సమాచారం. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో కౌశిక్ రెడ్డి.. తన భార్య, కూతురితో కలిసి రీల్స్ చేయటంపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో.. అక్టోబర్ 21నపఠాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్టు తెలుస్తోంది. పవిత్రమైన ఆలయ నిబంధనలకు విరుద్ధంగా కౌశిక్ రెడ్డి భార్య, కుమార్తెతో కలిసి.. సినిమా పాటలకు రీల్స్ చేయడంపై పలు హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో విశ్వ హిందూ పరిషత్ కార్యకర్త అయిన సుభాష్ చంద్ర.. పఠాన్ చెరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసినట్టు సమాచారం.
ఎమ్మెల్యేగా.. ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న కౌశిక్ రెడ్డి.. ఇలా పవిత్రమైన పుణ్యక్షేత్ర ప్రాంగణంలో ఇలాంటి వెకిలి చేష్టాలు చేయటం సరికాదని సుభాష్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చూసి.. రేపు రేపు మరింత మంది యాదాద్రిలో రీల్స్ చేసేందుకు ఎగబడతారని సుభాష్ చంద్ర అభిప్రాయపడ్డారు. హిందూ దేవాలయాల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. ఇంకోసారి ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను సుభాష్ చంద్ర కోరారు.
అయితే.. ఆదివారం అక్టోబర్ 20న పాడి కౌశిక్ రెడ్డి.. తన భార్య శాలిని పుట్టిన రోజు సందర్భంగా తన సోషల్ మీడియా హ్యాండిల్స్‌లో.. యాదాద్రిలో తీయించుకున్న ఫొటోలు, వీడియోలను పోస్ట్ చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు ఆయన కుమార్తె శ్రీనిక కూడా.. తన సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు పంచుకోగా.. అవి ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. యాదాద్రి పుణ్యక్షేత్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఇలా వీడియోలు, ఫొటోషూట్లు చేయటం సరికాదంటూ నెట్టింట చర్చ నడుస్తోంది. ఇదిలా ఉంటే.. ఈ ఫొటో షూట్ జరిగింది ఆలయం బయటే కావటం గమనార్హం. అయితే.. లోపల్ ఫొటో షూట్ కోసం కౌశిక్ రెడ్డి అనుమతి కోరగా నిరాకరించామని.. కావాలంటే




బయట చేసుకోవచ్చని అనుమతించినట్టు.. యాదాద్రి ఈవో స్పష్టం చేసినట్టుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ఆలయం బయట భక్తులు యథేచ్ఛగా తమ మొబైల్స్‌లో ఫొటోలు వీడియోలు తీసుకుంటూనే ఉంటారు. అంతేకాకుండా ఫొటోగ్రాఫర్లు.. స్వయంగా ఫొటోలు తీసి అప్పటికప్పుడు ప్రింట్ తీసి కూడా ఇస్తుంటారు. అయితే.. ఆలయం ప్రాంగణంలో ఫొటోలు, వీడియోలు తీయటం నిషేధమని ఎప్పుడు ప్రకటించకపోవటం గమనార్హం.ఇదిలా ఉంటే.. కౌశిక్ రెడ్డి పోస్ట్ చేసిన వీడియోలు, ఫొటోలు చూస్తుంటే.. వీళ్ల ఫొటో షూట్ జరిగినప్పుడు అక్కడ భక్తులెవరూ కనిపించట్లేదు. దీన్ని బట్టి.. ఫొటో షూట్ కోసమే.. కౌశిక్ రెడ్డి కుటుంబం యాదాద్రిని సందర్శించారంటూ కామెంట్లు వస్తున్నాయి.

## మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ వ్యాఖ్యలు

### అరవింద్ కేజ్రీవాల్‌కు మరో బిగ్ షాక్.

ఢిల్లీ లిక్కర్ కేసులో దాదాపు 5 నెలల పాటు జైలులో ఉండి ఇటీవలె బయటికి వచ్చిన ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు బిగ్ షాక్ తగిలింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిగ్రీపై గతంలో కేజ్రీవాల్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల విషయంలో సుప్రీంకోర్టులో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో గుజరాత్ యూనివర్సిటీ పరువు నష్టం దావా వేయగా.. దాన్ని సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ సవాల్ చేశారు. అయితే దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. కేజ్రీవాల్ పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో మోదీ డిగ్రీపై కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దాఖలైన పరువు నష్టం కేసులో విచారణ కొనసాగనుంది. మరికొన్ని రోజుల్లోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. తాజాగా సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు ఎదురుదెబ్బ తగలడం గమనార్హం.
ప్రధాని మోదీ డిగ్రీ సర్టిఫికెట్లకు సంబంధించి కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ యూనివర్సిటీ పరువు నష్టం దావా వేసింది. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు.. కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. వీటిని గుజరాత్ హైకోర్టులో కేజ్రీవాల్ సవాల్ చేయగా.. అక్కడా నిరాశే ఎదురైంది. దీంతో సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ దాఖలు చేయగా.. తాజాగా విచారణ జరిగింది. ఈ నేపథ్యంలోనే విచారణ జరిపిన జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం.. గతంలో ఇదే కేసులో ఆప్ నేత, ఎంపీ సంజయ్ సింగ్ వేసిన పిటిషన్‌ను ఈ ఏడాది ఏప్రిల్‌లో కొట్టివేసినట్లు గుర్తు చేసింది.
ఈ క్రమంలోనే కేజ్రీవాల్ తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మనూ సింఘ్వీ వాదనలు




వినిపించారు. సంజయ్ సింగ్ చేసిన వ్యాఖ్యలు భిన్నమైనవని కోర్టుకు విన్నవించారు. అంతేకాకుండా మోదీ డిగ్రీని.. గుజరాత్ యూనివర్సిటీ ఎందుకు బయటపెట్టడం లేదని.. అదేమైనా నకిలీ డిగ్రీనా అని అభిషేక్ మనూ సింఘ్వీ ప్రశ్నించారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలు అవమానకరంగా ఉంటే గుజరాత్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కాకుండా నరేంద్ర మోదీనే పరువు నష్టం దావా వేయాల్సిందని సింఘ్వీ వాదించారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను యూనివర్సిటీకి అవమానకరం కావని స్పష్టం చేశారు.
ఇక గుజరాత్ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సంజయ్ సింగ్ కేసులో ఇచ్చిన తీర్పును ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే తుషార్ మెహతా వాదనలతో ఏకీభవించిన సుప్రీంకోర్టు పరువు నష్టం విచారణను కొనసాగించాలని నిర్ణయించింది.

## షవర్మా ఇష్టంగా తింటున్నారా..?

### అమ్మబాబోయ్, నమ్మలేని నిజాలు
### ఫుడ్‌లో ప్రమాదకర కలర్స్ వినియోగం


**హైదరాబాద్‌లోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టల్స్‌లో ఫుడ్ సెఫ్టీ అధికారులు వరుస దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ..గడువు ముగిసిన ఆహారాన్ని విక్రయిస్తున్నట్లు అనేక ఫిర్యాదులు వస్తుండటంతో అధికారులు రంగంలోకి దిగారు. తాజాగా.. సికింద్రాబాద్‌లోని పలు షవర్మ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. శాంధార్ షవర్మ, రోల్స్ ఆన్ వీల్స్, ముజ్ తాబా గ్రిల్స్, ఆసియన్ చో, సింక్ షవర్మ సెంటర్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో షవర్మా సెంటర్ల నిర్వహకులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదని అధికారులు గుర్తించారు.**

షవర్మ తయారు చేసే చోటు అపరిశుభ్రంగా ఉందని ఫుడ్ సెఫ్టీ అధికారుల తనిఖీల్లో తేలింది. షవర్మ తయారీలో ప్రమాదకర సింథటిక్ ఫుడ్ కలర్స్ కలుపుతున్నట్లు గుర్తించారు. మాంసం, పన్నీర్ ఎలాంటి లేబుల్ లేకుండా ఉన్నాయని.. వాటిని ఎక్స్పైరీ డేట్ లేకుండా స్టోర్ చేస్తున్నట్లు గుర్తించారు. వెజ్, నాన్‌వెజ్ ఐటమ్స్ ఒకే దగ్గర స్టోర్ చేస్తున్నట్లు గుర్తించారు. సింథటిక్ ఫుడ్ కలర్స్ చాలా ప్రమాదకరమని.. వాటి వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని అధికారులు చెబుతున్నారు.
ఇటీవల జంట నగరాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు, టాస్క్ ఫోర్స్ బృందాలు ఆకస్మిక



తనిఖీలు చేస్తున్న సంగతి తెలిసిందే. బేగంపేట ప్రకాశ్ నగర్‌లో 7 క్వింటాళ్ల కుళ్లిన చికెన్ను అధికారులు గుర్తించారు. బాలయ్య చికెన్ సెంటర్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చికెన్‌ను గుర్తించారు. కుళ్లిపోయిన చికెన్‌ను జనతా బార్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, మద్యం దుకాణాల సమీపంలోని పర్మిట్‌రూంలకు తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. కోడి కాళ్లు, తల, ఇతర భాగాలను సేకరించి బార్లు, కల్లు దుకాణాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లకు అమ్ముతున్నట్లు గుర్తించారు.
ఇక కొండాపూర్ శరత్ సిటీ మాల్‌లోని రెస్టారెంట్లలోనూ ఫుడ్సేఫ్టీ, టాస్కోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. చట్నీస్ రెస్టారెంట్, అల్పాహార్ టిఫిన్స్‌లో సోదాలు జరిపారు. చట్నీస్ రెస్టారెంట్లోని ఫుడ్ స్టొరేజీ ఏరియా, కిచెన్లో బొద్దింకలను అధికారులు గుర్తించారు. స్టోర్ రూంలో పురుగులు పట్టిన గోధుమ పిండి, రవ్వను, కుళ్లిపోయిన ఉల్లిగడ్డలు గుర్తించారు. ఫుడ్ప్రై మూతలు లేకుండానే ఫ్రిజ్లో స్టోర్ చేసినట్లు తనిఖీల్లో తేలింది. ఈ మేరకు హోటల్ యజమానులకు నోటీసులు జారీ చేశారు.

## కొత్త రూల్స్



గత కొన్ని రోజులుగా నిత్యం పదుల సంఖ్యలో విమానాలకు బాంబు హెచ్చరికలు వస్తుండటం అటు ప్రయాణికులు, ఎయిర్‌లైన్ సంస్థలతోపాటు ఇటు ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టిస్తోంది. అసలు ఈ బెదిరింపులు ఎక్కడి నుంచి వస్తున్నాయి.. అవి ఎవరు చేస్తున్నారు.. అందులో ఎంతవరకు నిజం ఉంది అని కనుక్కోవడం ప్రస్తుతం అధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. అయితే ఇప్పటివరకు వచ్చిన బెదిరింపులు అన్నీ నకిలీవి అని గుర్తించినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇక ఇలాంటి బాంబు బెదిరింపులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా విమానాలకు బెదిరింపులపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సీరియస్ అయ్యారు.
విమాన ప్రయాణికులకు భద్రత కల్పించడమే తమ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇక విమానాలకు బెదిరింపులు చేసేవారిని నో ఫ్లై లిస్ట్‌లో చేర్చేలా ఇప్పటివరకు ఉన్న విమానయాన చట్టాలను సవరిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు వచ్చిన విమాన బెదిరింపులు అన్నీ ఫేక్ అని తేలిందని చెప్పారు. పౌర విమానయాన శాఖకు కఠినమైన ప్రొటోకాల్ ఉందని.. దాన్నే అనుసరిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చినపుడు పరిస్థితి చాలా సున్నితంగా ఉంటుందని తెలిపారు. అంతర్జాతీయ విధివిధానాలను కూడా మనం పాటించాల్సిన అవసరం ఉంటుందని వెల్లడించారు.
అక్టోబర్ 14వ తేదీ నుంచి ఇప్పటివరకు సుమారు 100 విమానాలకు బెదిరింపులు వచ్చినట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ బెదిరింపులపై సంబంధిత వర్గాలతో సమావేశాలు నిర్వహించినట్లు చెప్పారు. విమానయాన భద్రతా నిబంధనలను సవరించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. 1982 సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టం సవరణకు వివిధ శాఖలతో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూమికి ఎసరు




**అశ్వారావుపేట,నేడున్యూస్:** అశ్వారావుపేట మండలం వినాయకపురం కాలనీలోని ప్రైమరీ స్కూల్ ఎదుట ఉన్న పంచాయితీ ట్యాంక్ స్థలాన్ని కొందరు ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించడం ప్రస్తుతం సంచలనంగా మారింది. ఒకప్పుడు జలగం ప్రసాద్ పంచాయితీ రాజ్ మంత్రి అయినప్పుడు నిర్మించిన ఈ ట్యాంక్, కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. దీన్ని అవకాశంగా మలుచుకుని కొందరు అక్రమార్కులు పంచాయితీ రోడ్డుతో పాటు ట్యాంక్ స్థలాన్ని ఆక్రమించారు.సొంత భూమిలా వ్యవహరించి, అసలు ఇది ప్రభుత్వ స్థలం కదా అని ప్రశ్నించినవారిని పరోక్షంగా బెది రించడం షరా మామూలైంది. ఈ స్థలాన్ని సుమారు రూ. 40 నుంచి రూ.50 లక్షల వరకు అమ్మకానికి పెట్టినట్లు స మాచారం. ప్రజా ఆస్తి అని తెలిసి కూడా ఇలాంటి ఘనకా ర్యాలు జరగడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ అంశాన్ని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకె ళ్ళినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ స్థలం వదిలేయడానికి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంతో మొగ్గుచూపుతుండగా, ఇక్కడి అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. అక్రమార్కులు లాభం కోసం ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మట్టి వాసులు చేస్తున్నా, పంచాయితీ అధికారులు మాత్రం నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుని పంచాయితీ స్థలా న్ని కాపాడకపోతే, ప్రజా ఆస్తులు సొంత బ్యాంక్ లా మారి పోతాయని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# అయోడిన్‌లోపం నివారణపై అవగాహన



**వనపర్తి టౌన్,నేడున్యూస్:** సోమవారం ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఉమెన్స్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్‌లో జయచంద్ర మోహన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థినిలందరికీ అయోడిన్ వలన కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. అయోడిన్ లోకము వలన శరీరం లోపల హార్మోన్ల బ్యాలెన్స్ దానివల్ల ఆడపిల్లలలో రుతుక్రమంకి రాకపోవడం, బరువు పెరగడం చర్మం పొడి బారడం, జుట్టు రాలడం, గర్భం ధరించలేకపోవడం, చురుకుగా పనిచేయలేకపోవడం, తీవ్ర దశలో గొంతు సంబంధమైన గాయతర్ వ్యాధి రావడం జరుగుతుంది, కాబట్టి ప్రతి ఒక్కరు అయోడిన్ ఉప్పునీకు ఉపయోగిస్తూ ప్రతిరోజు 5 మిల్లీగ్రామ్ ల ఉప్పు తీసుకోవాలి. ప్రతిరోజు సాధారణ వ్యక్తికి 150 మైక్రో గ్రాముల అయోడిన్ అవసరమవుతుంది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి ,డాక్టర్ విద్య రాణి ఎంత సూపర్వైజర్ , జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం కోఆర్డినేటర్లు శ్రీనివాస్ కొండ, మహేశ్వర చారి పాల్గొనడం జరిగింది.

# ఉచిత విద్యా,వైద్యం ప్రభుత్వ లక్ష్యం

* రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి
* నిబద్దతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని సూచన
* రికార్డులు నిర్వహణ పై అసంతృప్తి



**వనపర్తి బ్యూరో,నేడున్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత విద్యా,వైద్యం అందించాలన్న లక్ష్యంతో పాలనం దిస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో నూతన భారతీయ జన ఔషదీ కేంద్రంను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రైవేట్ కంపెనీల ధరల కన్నా సగం ధరలకే ఔషదాలను (మందులను) ఔషదీ కేంద్రాలలో లభిస్తాయన్నారు.ప్రజలు ఔషద కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నా రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.అవుట్ పేషంట్ వార్డు,టీబి,ఆరోగ్య శ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ విభాగలలో హాజరు పట్టికలను పరిశీలించారు. రికార్డులు నిర్వహణ పై అసంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మత్స్యకార కమిటీ జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాద య్య, ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, వెంకటేశ్వర్ రెడ్డి, రాగి వేణు కొండారెడ్డి, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు రాము లు యాదవ్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి బాబా, జాన్, అబ్దుల్లా, సందీప్ సమద్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు చరణ్,ప్రభుత్వ ఆసుపత్రి ఏఓ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎన్ఎస్ ఫేజ్-3 కాలనీ నూతన కమిటీ ఎన్నిక

* పోటాపోటీ ఎన్నికలలో అధ్యక్షునిగా ఎన్నికైన డి. నర్సింగ్ నాయక్



**బోడుప్పల్, నేడున్యూస్:** పోటా పోటీగా సాగిన ఆర్ఎన్ఎస్ కాలనీ ఫేజ్-III నూతన అధ్యక్షుడిగా డి నర్సింగ్ నాయక్ ఎన్నికయ్యారు.బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ ఆర్ఎన్ఎస్ ఫేజ్-3 నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఆర్ఎన్ఎస్ కాలనీ ఫేజ్-3 కాలనీ నూతన అధ్యక్షుడిగా డి. నర్సింగ్ నాయక్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా ఎం. మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా వి. ప్రసీద్, ఒర్గనైజింగ్ సెక్రటరీగా శంకర్ లాల్, కల్చరల్ ఒర్గనైజింగ్ సెక్రటరీగా వి. సుధ, కోశాధికారిగా సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఈ ఎన్నికల్లో తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోండి



- మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్
- పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన సీఐ గోవిందరెడ్డి

**మేడిపల్లి,నేడున్యూస్:** విద్యార్థి దశనుండే చట్టాలపై చిన్నారులు అవగాహన కలిగి ఉండాలని మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 100 మంది విద్యార్థిని, విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఓపెన్ హౌస్ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మేడిపల్లి ఎస్ హెచ్ ఓ గోవింద రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం ఎందుకు జరుపుకుంటామనే దానిపై వివరించారు. అదేవిధంగా డ్యూటీలో భాగంగా అమరులైన పోలీసు సేవలను కొనియాడుతూ వారి సేవలను ప్రశంసించారు. విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క పని విధానం ఎలా ఉంటుందో పూర్తిగా వివరించారు. ఈ సందర్భంగా సిఐ గోవిందరెడ్డి మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, 1930 కు వెంటనే కాల్ చేయాలని సూచించారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే షీ టీమ్స్ గాని పోలీసులను గాని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్స్, సిబ్బంది, మేడిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్య ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలను పరిష్కరించండి

* అధికారులను ఆదేశించిన పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్



**పీర్జాదిగూడ, నేడు న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ కోరారు. పీర్జాదిగూడ నగరపాలక సంస్థలు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు వచ్చాయని మేయర్ అమర్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని మేయర్ అమర్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, డిఈ సాయినాథ్ గౌడ్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుకన్య, మున్సిపల్, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు సిపిఐ, ఏఐటీయూసీ మద్దతు



**వనపర్తి టౌన్,నేడున్యూస్:** వనపర్తి మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా సోమవారం 9 నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలని నిరవధిక సమ్మె చేస్తున్న మున్సిపల్ సానిటేషన్, తదితర విభాగాల కార్మికులకు సిపిఐ, ఏఐటీయూసీ నేతలు మద్దతు పలికారు. సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్, ఏఐటియుసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడారు. 9 నెలలు జీతాలు లేకుండా కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. వారి పోరాటానికి చివరి వరకు అండగా ఉంటామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీరామ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించండి



**వనపర్తి టౌన్, నేడున్యూస్:** మున్సిపల్ శానిటేషన్ కార్మికులుగా,వాటర్ వర్కర్స్,డ్రైవర్లు గా పనిచేస్తున్న 17మంది కార్మికులు 9నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని దీక్ష చేస్తున్న మున్సిపల్ కార్మికుల శిబిరాన్ని బి.ఆర్.ఎస్ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నంది మల్ల. అశోక్,కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు సకాలములో చెల్లించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. కార్మికులతో చర్చలు జరిపి దీక్ష విరమింపజేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉంగ్లమ్. తిరుమల్, స్టార్.రహీమ్, సూర్యవంశపు.గిరి, యుగంధర్ రెడ్డి,వజ్రాల రమేష్ నందిమల్ల.అశోక్ జిల్లా మీడియా కన్వీనర్ వున్నారు.

## స్కాలర్ షిప్స్, ఫీజ్ రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

* తోలు రాము, బీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**వనపర్తిటౌన్,నేడున్యూస్:** రాష్ట్రంలో గత మూడు ఏళ్ల నుండి రూ.6వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం ఈ సందర్భంగా బీఎస్ఎఫ్రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోలు రాము మాట్లాడుతూ,రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసి సమస్యలు పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం విద్యారంగం పట్ల అనుసరిస్తున్న విధానాలు అవలంబిస్తుందన్నారు.ఏండ్ల తరబడి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో తీవ్ర అలసత్వం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, అభి, దుప్పెలి లక్ష్మణ్, యాష్, సాయి, వేవేక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి...

**చంపాపేట్,నేడున్యూస్ :** బండ్లగూడ మండలం జంగంమెంట్ డివిజన్ ప్రాంతంలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ 16నెలల్లో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని ఇప్పటికే 9 సంవత్సరాలైనా ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని ఆందోళన చెందుతున్నారు పేదలకు డబుల్ బెడ్ రూమ్ కట్టించి ఇచ్చిన ఇప్పటికి ప్రభుత్వము పట్టాలు జారీ చేయడం లేదు వెంటనే 72కుటుంబాలకు వారికి పట్టాలి ఇవ్వాల్సిందిగా సిపిఎం జిల్లా నాయకులు కిషన్ రాంకుమార్ మరియు శేఖర్ వీరమ్మ యాదమ్మ అక్కుబాయి రేణుక. సునీత తదితరులు పాల్గొని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## వినూత్న రీతిలో నిరసన



**కొల్చారం,నేడున్యూస్:** కొల్చారం ఎంపీడీఓ కార్యాలయంలో ఖాళీ కుర్చీ కి మెమోరాండం ఇచ్చి బిఆర్ ఎస్ పార్టీ నేతలు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం నాడు కొల్చారం మండలంలో ఇందిరమ్మ కమిటీల ఎంపిక లో అవకతవకలను నిరసిస్తూ ఎంపీడీఓ కు వినతిపత్రాన్ని ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎంపీడీఓ కార్యాలయనికి వెళ్లారు. నేతలు కార్యాలయనికి వెళ్లిన సమయంలో ఎంపీడీఓ తో సహా సిబ్బంది కార్యాలయంలో లేక పోవడంతో కాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. దింతో బీఆర్ఎస్ పార్టీ నేతలు వినతిపత్రాన్ని ఎంపీడీఓ ఛాంబర్ లోని కాళీ కుర్చీకి మెమోరాండం ఇచ్చి విన్నూత రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు గౌరి శంకర్, సంతోష్ రావు, నరేందర్ రెడ్డి, ముత్యం ప్రవీణ్ , రవి తేజ రెడ్డి, ఇంద్రసేన రెడ్డి, వేమా రెడ్డి, సంతోష్, నిగొల్ల సత్యనారాయణ, మురళి గౌడ్, పండ్ర వెంకటేశం,రాజా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కొమ్ముల యద గౌడ్,బాగా రెడ్డి, చిట్యాల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఘన సన్మానం



**వనపర్తిటౌన్,నేడున్యూస్:** 2024 నీట్ లో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ సీట్లు సాధించినటువంటి 1)జె.అఖిల్, గంగన్న గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాద్, 2) గద్వాల శశి కిరణ్, జి.కృష్ణ జీఎంసి వనపర్తి, 3) బి.అక్షయ్ బి వెంకటేష్ జీఎంసి వనపర్తి, 4) జె. వర్షిత జె.వెంకటేష్‌జీఎంసి వనపర్తి, 5) డి.వికాస్/ డి. రాధాకృష్ణ జీఎంసి వికారాబాద్, 6) బి. కృతి / బి. రత్నం జీఎంసి నిర్మల్, ) విద్యార్థిని విద్యార్థుల ను మాదిగ ఉద్యోగుల సమైక్య వనపర్తి జిల్లా కమిటీ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా శాలువా పూలమాలలతో సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమము మాది ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గద్వాల కృష్ణ మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేశపాగ కేశవులు గంధం గట్టయ్య చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.సన్మానించిన వారిలో ఎంఈఎఫ్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు గంధం భగవంతు, జిల్లా ప్రధాన కార్యదర్శ సివిన్ కుమార్, గద్దె రాంబాబు, అశోక్ కుమార్, జి.సి రత్నం ఎమ్మార్పీఎస్ నాయకులు పవన్ కళ్యాణ్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలమయంగా రోడ్డు



**చంపాపేట్,నేడున్యూస్:** నగర నడిబొడ్డున హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర హోటల్ ఎదురుగా రహదారి నిర్మాణానికి ఏడాది కిందట తవ్వారు. అప్పటి నుంచి ఇప్పటివరకు పనులు చేయకపోగా పక్కనున్న వీధుల్లోకి వెళ్లేందుకు వాహనదారులు పాదచారాలు విద్యార్థులు పెద్దలు మహిళలు నానావస్థలు పడుతున్నారు. వర్షానికి గుంతలు తయారయ్యాయి. రోడ్డు నిర్మించాలని స్థానికులు పెద్దలు కాలనీవాసులు వాహనదారులు ఎప్పుడు ఏమైతదో ఎవరు అడ్డం వస్తారో తెలియని పరిస్థితి అయోమయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఎక్కడలేని అధికారులు నియోజకవర్గంలో ఉన్నారని గుర్తు చేస్తూ త్వరితగతిన మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు.

## ఎమ్మెల్యే వివేక్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**మేడ్చల్ నేడున్యూస్:** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పుట్టినరోజు సం దర్భంగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, మేడ్చల్ మం డల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ లు వివేకానంద్ కు జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. వివేకానంద్ నివాసానికి తరలివెల్లిన నాయకులు వివేకానంద్ ను శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందజేసి కేక్ కట్ చేయించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 23న బీసీ హక్కుల సాధన సమితి మహాసభలు

* కాప్రా నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జరుగు బీసీ హక్కుల సాధన సమితి 3వ మహాసభలను జయప్రదం చేయండి
* బీసీ హక్కుల సాధన సమితి
* మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కోశాధికారి అంబటి బాపు రాజు



**మేడిపల్లి, నేడు న్యూస్:** ఈ నెల 23న బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలు కాప్రా లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ నిర్వహిస్తున్నట్లుగా బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కోశాధికారి అంబటి బాపు రజు తెలిపారు. జిల్లాలోని 15 మండలాల నుండి బీసీ ప్రతినిధులు, బీసీ నాయకులు అధిక సంఖ్యలో ఈ మహాసభలకు హాజరవుతున్నట్లుగా వెల్లడించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర బాధ్యులు, ఎన్.బాలమల్లేష్, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు,

జిల్లా ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి పాల్గొంటున్నారని ఆయన వివరించారు. ఈ మహాసభలో ముఖ్యంగా బీసీ సమస్యలపై చర్చించి భవిషత్తు ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన వెంటనే చేపట్టి పూర్తి చేయాలనీ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డ్ సభ్యుల ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీల్లో గత 7, 8 నెలల నుండి అధికారుల పాలనతో ప్రజా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని,

అధికారుల నిర్లక్ష్యం వల్ల

ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నారని తెలిపారు. బీసీ ల అభివృద్ధి, సంక్షేమం, స్వయం ఉపాధి అవకాశాల కోసం, తదితర సమస్య పరిష్కారం కోసం సమావేశంలో చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. మేడ్చల్ జిల్లాలోని మండల, గ్రామాల నుండి బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ నెల 23 న నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ కాప్రాలో జరుగు బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఆయనతోపాటు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి కే ప్రమీల, జిల్లా కోశాధికారి అంబటి బాపురాజు సిపిఐ పార్టీ మేడిపల్లి మండలం కార్యదర్శి రచ్చ కిషన్ పాల్గొన్నారు.

# ఇద్దరికి ఎల్ఓసి మంజూరు కాపీలను అందజేసిన మాజీ మంత్రి

* ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**భీంగల్,నేడున్యూస్:** మండలం పల్లికొండ గ్రామానికి చెందిన ఏన్నో తుల హన్మాయి,మెండోరా మండలం కోడిచెర్ల గ్రామానికి చెందిన కె.పెద్ద రాజన్న లు అనారోగ్యానికి గురై నిమ్స్ హస్పిటల్ లో చికిత్స కోసం చేరడంతో ఈ విషయం స్థానిక నాయకులు గౌరవ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కొరకు 1. ఏన్నోతుల హన్మాయి పల్లికొండ 2 లక్షలు మరియు కె.పెద్ద రాజన్న కోడిచెర్ల 1 లక్ష రూపాయల ఎల్వోసి మంజూరు చేయించి ఎల్ఓసి కాపీలను వారి కుటుంబ సభ్యులకు ఈరోజు హైదరాబాద్ లో ఎమ్మెల్యే అందజేశారు.నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు ఎల్ఓసి మంజూరు చేశారనిప్రశాంత్ రెడ్డి గారి మేలు మర్చి పోలేమని ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాజి మంత్రి,ఎమ్మెల్యే వేములకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ప్రజావాణికి 8 ఫిర్యాలు

* జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్, నేడున్యూస్:** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో జిల్లా ఎస్పీ . రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 08ఫిర్యాదులు 6,భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు2, కుటుంబ తగదాల ఫిర్యాదులు పరస్పర గొడవల కు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**కొల్చారం,నేడున్యూస్:** కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఎగుమతులు, దిగుమతుల్లో, అలాగే ట్రాన్సుపోర్టు విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించిన మూడు రోజుల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జామా అయ్యేలా అధికారులు చూడాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మ రెడ్డి అన్నారు. సోమవారం కొల్చారం మండలంలో సునీతా లక్ష్మ రెడ్డి సుడిగాలి పర్యటన చేసి సొసైటీ , ఐకేపీ, రైతు సేవ కేంద్రాల, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను లాంఛనంగా ప్రారంభించారు. మండల కేంద్రమైన కొల్చారం, అంసాన్ పల్లి, వరిగుంతం,చిన్న ఘనపూర్,రంగంపేట, సంగాయిపేట, యెనుగండ్ల, పోతంశెట్టిపల్లి , దేవుని వెంకటాపూర్, వసూరం తండాల్లో కొనుగులు కేంద్రాల కు కొబ్బరికాయ కొట్టి తూకానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, వరి ధాన్యాన్ని తూకం చేశారు. ఈ సందర్భంగా సునీతా రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూడాలని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు రైతుల పక్షాన పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మెదక్ జిల్లా జడ్పీ ఆప్షన్ నెంబర్ మన్సూర్, మాజీ మెదక్ గ్రంథాలయ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, సొసైటీ చేర్మెన్ లు నాగురి మణహోర్, ఆరిగే రమేష్, చిన్నారపు ప్రభాకర్, మన్నే రాములు, మంద నాగయ్య, సీఈఓ లు పార్థిగారి కృష్ణ , నవీన్ యాదవ్, చిన్నారపు రాములు, జితేందర్ రెడ్డి, రాములు, వినోద్ నాయక్, ఆంజనేయులు, ఐకేపీ సిబ్బంది దైవ సుశిల్వ, సిసి వెంకటేశం, పుల్లబోయిన నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# త్రిమూర్తి ప్లాంట్ సైన్సెస్ వరి విత్తన ప్రదర్శన

**వలిగొండ, నేడున్యూస్:** యాదాద్రి భువనగి రి జిల్లా వలిగొండ మండలం మల్లేపల్లి గ్రా మంలో త్రిమూర్తి ప్లాంట్ సైన్సెస్ కంపెనీకి చెందిన టి ఎమ్ ఆర్ ఏచ్ 5786, మణి- 114 నూతన హైబ్రిడ్ వరి, మిర్చి, మొక్కజొ న్న,కూరగాయల విత్తనవంగడాలను రైతు సోదరులకు అందించగలమని మేము తెలి యజేసారు.మలుగ వెంకటేశం- 9703 998 716,మంగ మల్లేష్- 9985826160 వరి రకాలు వేసి అధిక దిగుబడి సాధించారని అన్నారు.ఖరీఫ్ సీజన్ అధిక దిగుబడినిస్తూ రబీ సీజన్ కు అనుకులంఅని అధికదిగుబ డి నీచ్చు,రకాలుగా కంపనీ సేల్స్ మేనేజర్ మలుగ మధు రైతు సోదరుల కు విత్తన మెలుకువలు(గుణాలను) తెలియజేసారు. విత్తన ప్రదర్శనలో రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం





**శాంతియుత సమాజమే పోలీసులు లక్ష్యం పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం**
**అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి.**
**పోలీసు అమరుల త్యాగాన్నిస్మరిస్తూ నివాళులు, కుటుంబ సభ్యులకు పరామర్శ**

జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, జిల్లా ఎస్పి రావుల గిరిధర్

వనపర్తి బ్యూరో,నేడున్యూస్: సోమవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఎస్పీ పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అమరవీరుల దినోత్సవ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వందనం స్వీకరించి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కలిసి అమరుల పోలీసు కుటుంబ సభ్యులు అధికారులు సిబ్బందితో కలిసి అమరవీరుల అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించి, కలెక్టర్, ఎస్పీ కలిసి అమరుల కుటుంబ సభ్యులను పేరుపేరునా పరామర్శించి శాలువాతో సన్మానించి చిరుకానుకలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన స్మృతి పరేడ్ కు పరేడ్ కమాండర్ గా రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ, రాందాస్ తేజావత్, సాయుధ దళ అదనపు ఎస్పి, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు ,డిసిఆర్బి డిఎస్పి, వనపర్తి సిఐ, నాగభూషణ్ రావు, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మరియు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లాలోని ఎస్సైలు,పోలీసు సిబ్బంది, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, ఉన్నారు.

**శేరిలింగంపల్లి:** సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మొహంతి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అమరవీరుల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం గౌరవ వందనాన్ని స్వీకరించి మరవీరుల స్మారకార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 214 మంది పోలీసుల పేర్లను సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ శ్రీనివాస్‌రావు ప్రకటించారు. పోలీసు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైబరాబాద్ పోలీసులు విద్యార్థులకు ఆన్‌లైన్‌లో ఓపెన్ హౌస్‌లు, పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరంతో సహా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారిని గుర్తించేందుకు రోల్ కాల్ ఆఫ్ హానర్ నిర్వహించారు. ఎస్ఐ కె. హనుమంత్‌రెడ్డి (ఆమన్‌గల్), కానిస్టేబుల్ ఫహీముద్దీన్ (తలకొండపల్లి), ఆర్మ్‌డ్ కానిస్టేబుల్ ఈశ్వర్‌రావు కుటుంబాలను పోలీస్ కమిషనర్ శాలువాలతో సత్కరించి వారి సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ సీపీ జోయెల్ డేవిస్, I మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్, మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి,శంషాబాద్ డీసీపీ బి.రాజేష్, బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్,రాజేంద్రనగర్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్,డీసీపీ క్రైమ్స్ కె. నరసింహ, డీసీపీ కె. ప్రసాద్; సృజన కర్ణం,సైబర్ క్రైమ్స్ శ్రీబాలాదేవి; సాయి శ్రీ,ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతూ



* **శంకర్ పల్లి మాజీ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి**
* **పొద్దటూర్ మాజీ ఎంపిటిసి శంకర్ పల్లి మండల మాజీ ఎంపిపి ఆధ్వర్యం ప్రారంభమైన సిసి రోడ్ల నిర్మాణం**
* **ఎంపిటిసి నిధులతో గ్రామ అభివృద్ధి పనులు, హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

**శంకర్ పల్లి, నేడున్యూస్:** గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని శంకర్పల్లి మాజీ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం, పొద్దటూర్ గ్రామం లో గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డు పనులను, శంకర్ పల్లి మండల మాజీ వైస్ ఎంపిపి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పొద్దటూర్ మాజీ వార్డు మెంబర్ కవేలి రాంరెడ్డి సోమవారం నాడు లాంఛనంగా ప్రారంభించాడు. గ్రామం లోని హనుమాన్ టెంపుల్ సమీప బస్తీలలో లోని, నాలుగు వీధులలో వివిధ కారణాల చేత పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లను ఎంపిటిసి నిధులతో, పొద్దటూర్ గ్రామ మాజీ ఎంపిటిసి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పొద్దటూర్ మాజీ వార్డు మెంబర్ కవేలి రామ్ రెడ్డి సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికైన నేను ముందుంటానని, ఇది వరకు గ్రామంలో వివిధ బస్తీలలో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. మన గ్రామ మాజీ ఎంపిటిసి, మన శంకర్ పల్లి మండల మాజీ ఎంపిపి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి గారు మన గ్రామ ప్రజల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ముచేయకుండా గ్రామాభివృద్ధి లో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నెరవేరుస్తూ మన గ్రామానికి నిధులు తీసుకురావడం లో సఫలీకృతమయ్యారని మన గ్రామానికి బొల్లారం వెంకట్ రెడ్డి చేస్తున్న సేవలు మరువలేనివి కొనియాడారు. ఈ సందర్భంగా బొల్లారం వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా, ప్రభుత్వం నుండి మన గ్రామానికి రావాల్సిన వృద్ధాప్య ఫించన్ వంటి వివిధ రకాల ప్రభుత్వ పథకాలు మన గ్రామానికి గణనీయంగా తీసుకురావడం జరిగిందని, గ్రామానికి ఎలాంటి నిధులు అవసరమున్న అధికారులను ఒప్పించి, మెప్పించి తీసుకొచ్చే బాధ్యతను సంపూర్ణంగా నెరవేరుస్తూ,నిర్విరామంగా కృషి చేయడం జరిగిందన్నారు. గ్రామంలో కొన్ని చోట్ల సిసి రోడ్ల నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్నాయి.వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. బొల్లారం వెంకట్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల గ్రామ ప్రజలు యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కష్టకాలంలో సిసి రోడ్ల నిర్మాణ పనులు తన భుజాన వేసుకుని వేగవంతం చేసిన పొద్దటూర్ మాజీ వార్డు సభ్యులు కవేలి రామ్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందిస్తూ.., వార్డు మెంబర్ గా కవేలి రాంరెడ్డి నూరు శాతం తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాడని అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమం లో పొద్దటూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహ రెడ్డి, పొద్దటూర్ గ్రామ మాజీ ఎంపిటిసి శంకర్ పల్లి మాజీ ఎంపిపి బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ సురకంటి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కె శ్రీనివాస్, మాజీ డిప్యూటీ సర్పంచ్ బండ నర్సింహా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు బొల్లారం మోహన్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు కవేలి జంగారెడ్డి, మాజీ వార్డు సభ్యులు కవేలి రాంరెడ్డి, మాజీ వార్డు సభ్యులు చాకలి రాములు, మాజీ వార్డు సభ్యులు అజేందర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు దర్ని కృష్ణ, గ్రామ బిల్ కలెక్టర్ ల్యాగల మల్లేష్,పెద్దలు పట్నం రాజి రెడ్డి, ఎనికేపల్లి రాంచందర్, నాని బుచ్చయ్య, బొల్లారం జంగా రెడ్డి,మేకల రఘుపతి రెడ్డి, ఏనుగు సంజీవ రెడ్డి, పులకండ్ల గోపాల్ రెడ్డి, క్రాంతి యూత్ వైస్ ప్రసిడెంట్ నాని మల్లేశం, గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలలో అందరిని భాగస్వామ్యం చేయాలి

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**కొల్చారం,నేడున్యూస్:** గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలలో అందరికీ భాగస్వామ్యం కల్పించాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలలో అందర్నీ భాగస్వామ్యం చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. సన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అన్నారు.ఇందిరమ్మ కమిటీలలో అందరిని భాగస్వామ్యం చేయాలని.. కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు లబ్ధి చేకూరేలా.. ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి.కాంగ్రెస్ పార్టీ అనుకున్న కార్యకర్తలకు న్యాయం చేసేందుకు ముందుకు వెళ్తున్నారని.. అధికారులు సైతం వారికి సహకరిస్తున్నారని విమర్శించారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని. బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, బిజెపి అన్ని పార్టీలకు.. భాగస్వామ్యం చేసి ప్రజలందరికీ ఇందిరమ్మ కమిటీలు న్యాయం చేసేలా చూడాలని ప్రభుత్వం అధికారులకు.. ఆదేశాలు జారీ చేయాలన్నారు. అనంతరం కొల్చారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బాధిత కుటుంబానికి. ఎల్ ఓ సి. ని ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, మెదక్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, యూత్ అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, ముత్యం ప్రవీణ్ కుమార్, పాంద్ర వెంకటేశం, బిట్ల నర్సింలు, దుర్గాప్రసాద్ గౌడ్, చౌరి గారి చిన్న రాములు, నింగోల చెన్నయ్య, పెద్దపురం అశోక్, చూరి గారి ఆంజనేయులు, కాశీనాథ్ ,యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి ,వినోద్ నాయక్, తలారి దుర్గేష్, చిట్కుల సురేష్ ,సోమ నర్సింలు ,ఆరే రవీందర్, దొడ్ల ఆంజనేయు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

**- మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే-ఐజేయు నాయకుల భేటీ**



**హైదరాబాద్, నేడున్యూస్:** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహా ను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయు) కోరింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహా ను, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఇజెహెచ్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిం దని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్దరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యారి రాములు, రాష్ట్ర కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, వరకాల యాదగిరి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్,హెచ్‌యుజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

* **త్వరలో ఉన్నత స్థాయి సమావేశం: మంత్రి దామోదర రాజనరసింహా**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# స్మశాన వాటిక కబ్జా..

* శ్మశాన వాటిక భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలంటూ గ్రామ పెద్దల డిమాండ్



**దమ్మాయిగూడ,నేడున్యూస్:** మున్సిపాలిటీ 5వ వార్డ్ బండ్లగూడకు సంబంధించిన స్మశాన వాటికను మోడీ బిల్డర్స్ కబ్జా చేయాలనీ చూస్తుదని, ఈ స్మశాన వాటికను కాపాడాలంటూ గ్రామస్తులు ఆందోళన చేశారు. స్మశాన వాటిక ఎదురుగా సదరు మోడీ బిల్డర్స్ గేటు ఏర్పాటు చేశారని ఇప్పుడు స్మశాన వాటిక స్థలం లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసి అపార్ట్మెంట్ మురికి నీటిని కాలువలో కలుపుతున్నారని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయమై పలుమార్లు మోడీ బిల్డర్స్ కి చెప్పిన పట్టించుకోవడం లేదు అని మున్సిపల్ కమీషనర్ కి, కీసర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. శ్మశాన వాటిక భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేశారు. చివరకు స్మశానాన్ని కూడా వదలక పోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# వర్గీకరణ తరువాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి



**పరకాల,నేడున్యూస్:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అన్ని రాష్ట్రాల కంటే ముందే అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మైస. ఉపేందర్ మాదిగ తెలిపారు.ఎస్సీ వర్గీకరణను పక్కనపెట్టి ఉద్యోగ నియామకాలు చేస్తున్నారని మరోసారి తెలంగాణలో మాదిగ లను ఈ ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించాలని ఉపసంఘం పేరుతో కాలయాపన చేయొద్దని కోరారు.వర్గీకరణ చేసేదాకా ఉద్యోగ ఖాళీలు చేయొద్దని డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ లకు తీరని అన్యాయం చేస్తుందని మరోసారి తెలంగాణలో మాదిగ మలిదశ ఉద్యమానికి ఈ ప్రభుత్వం ఉసిగోల్పుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మాదిగల పోరాటం ఎంతో ఉందని మాదిగల కృషి తోనే ఈరోజు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు జాతీయ స్థాయి ఉద్యమానికి సైతం సిద్దమేనని హెచ్చరించారు.

# ప్రశాంతంగా గ్రూప్ వన్ పరీక్షలు ప్రారంభం

- పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ శశాంక్
- పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- అందరూ సహకరించాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

**మొయినాబాద్, నేడు న్యూస్:** గ్రూప్ వన్ పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు రంగారెడ్డి జిల్లా పరిపాలన అధికారి శశాంక్ పేర్కొన్నారు. సోమవారం నుండి గ్రూప్ వన్ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. నగర శివారు మొయినాబాద్ మండలంలోని విద్య జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల, భాస్కర ఇంజనీరింగ్ కళాశాల, కేజీ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాలలో మూడు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరిశీలించుకునేందుకు పరీక్ష రాశారు. ఈ సందర్భంగా ఆయా కళాశాలల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టు దీట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా పరిపాలన అధికారి శశాంక్ సందర్శించి నిర్వాహకులతో పరీక్షలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా పరీక్షలు సజావుగా సాగేందుకు కృషి చేస్తున్నామని దీనికి అందరూ సహకరించాలని కోరారు. కలెక్టర్ వెంట చేవెళ్ల ఏసీబీ కిషన్, మొయినాబాద్ తహశీల్దార్ గౌతం కుమార్, సీఐ పవన్ కుమార్ రెడ్డి, నిర్వాకులు ఉన్నారు.

# న్యాయం చేయండి సారూ

* సాగు చేసుకుంటాడని కౌలుకి ఇస్తే భూమి నాదేనంటూ అడ్డం తిరిగాడు
* సబ్ కలెక్టర్‌కు ఒంటరి వితంతు మహిళ వేడుకోలు



**గూడూరు, నేడు న్యూస్:** కౌలుకు పొలం ఇస్తే ఓ వ్యక్తి అడ్డం తిరిగి పొలం నాదేనంటూ అడ్డం తిరిగాడు. నా అనే వారు లేని ఆ ఒంటరి మహిళ కాళ్లరిగేలా మండల స్థాయి అధికారుల చుట్టూ తిరిగినా లాభం లేకుండా పోయింది. ఈ విషయాన్ని ఆ మహిళ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షానవాజ్ ల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో సోమవారం ఆ నాయకుల ఆధ్వర్యంలో గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట మండలం రుద్రవరం గ్రామానికి చెందిన షేక్. జమీలకు చిట్టేడు గ్రామంలో సర్వే నెంబర్ 297-2 లో 71 సెంట్ల పట్టా భూమి ఉంది. జమీల భర్త అన్సర్ అనారోగ్యంతో మృతి చెందారు. వృద్ధురాలైన జమీల ఆ భూమిని గత పదిహేనేళ్లుగా ఫయాజ్ అనే వ్యక్తికి లీజుకిచ్చింది. ఫయాజ్ భూమి యజమాని జమీలకు సమాచారం ఇవ్వకుండా బోరువేశాడు. ఈ విషయం తెలుసుకున్న జమీల ఫయాజ్ ను నిలదీసింది. ఈ భూమి నాదేనంటూ ఫయాజ్ అడ్డం తిరిగాడు. దీంతో కోట మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదు. ఈ విషయాన్ని వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి సబ్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందించి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఒంటరి వితంతు మహిళకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ సమస్య వివరించిన వెంటనే సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసు అమర వీరులకు జోహార్లు

* మేయర్ స్రవంతిజయవర్ధన్



**నెల్లూరు బ్యూరో, నేడు న్యూస్** పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో సోమవారం జరిగిన పోలీస్ అమరవీరుల దినోత్సవం లో నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పాల్గొని అమరవీరుల సంస్మరణ స్తూపం వద్ద ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరవీరుల సంస్మరణ స్తూపం వద్ద ఘన నివాళి అర్పించడం జరిగింది అని తెలియజేశారు. ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ, పబ్బాల్ని కూడా త్యాగించి, ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తూ, విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం లెక్కా చేయకుండా తమ బాధ్యత నిర్వహించడం లో అమరులైన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయం అని అన్నారు.

## ఆత్మకూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టుదలతో పనిచేస్తున్నా

- గడిచిన ఐదేళ్లలో ఆత్మకూరులో అభివృద్ధి ఊసే లేదు: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు/ఆత్మకూరు, నేడు న్యూస్:** ఆత్మకూరు మున్సిపాలిటీ అభి వృద్ధికి పట్టుదలతో పనిచేస్తున్నానని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఆనం రామనారా యణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాయకులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, సభ్యత్వ న మోదు పరిశీలకులు కార్తీక్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆత్మకూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నిధులిచ్చేందుకు ముందుకొస్తున్న సంస్థలు

**అమరావతిబ్యూరో, నేడున్యూస్:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో వేగంగా ముందుకు అడుగులు వేస్తున్నకూటమి ప్రభుత్వానికి అన్నీ శుభశకునాలే, అమరావతిని ప్రపంచంలోనే నెంబర్ వన్ సిటీగా రూపు దిద్దాలనుకుంటున్న సీఎం చంద్రబాబు లక్ష్యాలకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందుతున్నాయి. అమరావతి నిర్మాణం కోసం వివిధ బ్యాంకులు,సంస్థలు తమ సహకారం అందించేందుకు అంగీకరిస్తున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టుదల,మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కృషితో అమరావతి నిర్మాణానికి వడివడిగా అడుగులు ముందుకు పడుతున్నాయి. ఇప్పటికే గత శనివారం అమరావతి పునఃనిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సమావేశంలో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ సీఈవో సంజయ్ కుల్ శ్రేష్ట,హడ్కో విజయవాడ రీజినల్ చీఫ్ బీఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు. అమరావతి నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ ఆలోచనను హడ్కో అధికారులకు పూర్తి స్థాయిలో వివరించారు మంత్రి నారాయణ.

# క్యాన్సర్ రహిత కోవూరు నా లక్ష్యం



* 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళ మూడేళ్లకు కోసారైనా మామోగ్రాం టెస్ట్ చేయించుకోవాలి.
* తొలి దశలో గుర్తించి ట్రీట్మెంట్ చేయిస్తే 90 శాతం క్యాన్సర్ మరణాలను అరికట్టవచ్చు.
* వైద్య సిబ్బందితో పాటు నాయకులు, పాత్రికేయులు సామాజిక బాధ్యతగా క్యాన్సర్ స్క్రీనింగ్స్ పై అవగాహన కల్పించండి.
* ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

**కోవూరు, నేడు న్యూస్:** క్యాన్సర్ అనగానే అదేదో చికిత్స లేని జబ్బు అన్న భయాందోళనలు వీడాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ప్రస్తుతం వున్న అధునాతన వైద్య విధానాల ద్వారా తొలి దశలో గుర్తించ గలిగితే క్యాన్సర్ వ్యాధికి చికిత్స వుందన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేసే పింక్ బస్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశంలో క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురిలో ఇద్దరు వ్యాధి ముదిరిన తరవాతే డాక్టర్లను సంప్రదిస్తున్నారని క్యాన్సర్ అని నిర్ధారించి మెరుగైన చికిత్స అందించే లోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన లేక పోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే క్యాన్సర్ నిర్ధారణ ఆలస్యం అవుతోందన్నారు. తొలి దశలోనే చికిత్స చేయడం ద్వారా 90 శాతం క్యాన్సర్ మరణాలను అరికట్టవచ్చన్నారు. 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళ మూడేళ్లకు ఒకసారైనా మామోగ్రాం పరీక్ష చేయించుకోవాలని కోరారు. క్యాన్సర్ రహిత కోవూరుగా మార్చాలనే సంకల్పంతో సెప్టెంబర్ 10 న ఇందుకూరు పేట మండల కేంద్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి సి హెచ్ సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ పద్మజ, మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీహరి, స్థానిక కౌన్సిలర్లు ప్రత్యూష, నస్రీన్ ఖాన్, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అర్బన్ మరియు రూరల్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, టిడిపి నాయకులు ఏటూరి శివ రామ కృష్ణా రెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస లక్ష దీపోత్సవానికి అంకురార్పణ

- భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



**నెల్లూరు, బ్యూరో, నేడు న్యూస్:** ఏటా కార్తీక మాసంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతుల సహాయ సహకారాలతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్తీక మాస లక్ష దీపోత్సవానికి సోమవారం అంకురార్పణ కార్యక్రమం జరిగింది. సోమవారం విఆర్‌సి మైదానంలో ఏర్పాటు చేసిన భూమిపూజ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే, విపిఆర్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక మాస లక్ష దీపోత్సవ కమిటీ సభ్యులు కంజర్ల భాస్కర్ శర్మ, విజయసారథి, సునీల్ కుమార్, అర్చకులు పవన్‌స్వామితో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం గుంజ ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నాగేంద్ర కుమార్, తిరుపాల్‌రెడ్డి, రాము, వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, చలమయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడు కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నెల్లూరు నగరంలోని వి.ఆర్.సి మైదానంలో నవంబర్ 8, 9, 10వ తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు సూచించారు.

## ఎన్నికల హామీలు అమలుపరిచే విధంగా

*ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**కోట, నేడు న్యూస్:** ఎన్నికల సమయంలో చెప్పిన హామీలను ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు అమలు పరిచే విధంగా అడుగులు వేస్తున్నారని గూడూరుఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కోట మండలంలోని కేశవరం గ్రామంలో జరిగిన గ్రామ పండగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులుసర్వోత్తమ రెడ్డి, నాయకులు నల్లపు రెడ్డి జగన్మోహన్ రెడ్డి, దశరామిరెడ్డి ఎస్కే జలీల్ అహ్మద్, ఎం పీటీసీలు దారా సురేష్, శంషుద్దీన్, సర్పంచ్ లు, పార్టీ కార్యక ర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

* మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
* 26మంది లబ్ధిదారులకు రూ.16.58 లక్షల చెక్కులు పంపిణీ



**నెల్లూరు/ఆత్మకూరు, నేడు న్యూస్:** వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థికసాయం అందించి అండగా ఉంటున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజక వర్గ పరిధిలోని 26 మంది లబ్ధిదారులకు రూ. 16.55 లక్షలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చెక్కులు మంత్రి పంపిణీ చేశారు.

## కేంద్ర బృందం ప్రభుత్వ భూములు పరిశీలన



**వాకాడు, నేడు న్యూస్:** మండల పరిధిలోని దుగరాజపట్నం, తూపిలి పాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను సోమవారం ఉదయం సెంట్రల్ కామర్స్ మరియు ఇండస్ట్రియల్ శాఖకు సంబంధించి డిప్యూటీ సెక్రటరీ శ్రీరాజేష్ ఆసాతి వారి సిబ్బంది దుగురాజపట్నం గ్రామంలో ఉన్న ఉప్పు ఫ్యాక్టరీ సంబంధిత భూములు, దుగరాజపట్నం పోర్టుకు చెందిన భూములను తూపిలి పాలెం తీర ప్రాంత భూములను తాసిల్దార్ రామయ్య ఆ బృందానికి చూపడం జరిగింది. కేంద్ర బృందం ఆ భూములను నిశితంగా పరిశీలించారు. ఆ భూములు చెందిన రికార్డులను పరిశీలించి సంబంధిత భూముల సర్వే నెంబర్లను కేంద్రానికి పంపవలసిందిగా తాసిల్దార్ రామయ్యకు కేంద్ర బృందం సూచించింది. ఆయన వెంట డి ఈ ఆనందరావు, సిబ్బంది ఉన్నారు.


# బిజినెస్

## అప్రమత్తత అవసరం..

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు కొనసాగుతున్నాయి. ప్రతికూల పరిణామాల మధ్య మదుపరులు పెట్టుబడుల ఉపసంహరణలకే పెద్దపీట వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 156.61 పాయింట్లు లేదా 0.19 శాతం క్షీణించి 81,224.75 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 110.20 పాయింట్లు 0.44 శాతం పతనమై 24,854.05 దగ్గర ఆగింది.

ఈ క్రమంలో ఈ వారం కూడా అమ్మకాల ఒత్తిడికే ఎక్కువగా వీలున్నట్టు అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను కార్పొరేట్ కంపెనీలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు గత వారం మాదిరే ఈ వారం కూడా మార్కెట్ ట్రేడింగ్‌ను ప్రభావితం చేయనున్నాయి మరి. అందుకే మదుపరులు అప్రమత్తంగా ఉండాలని, ఇన్వెస్ట్‌మెంట్లపై ఆచితూచి స్పందించడం ఉత్తమమని మెజారిటీ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం.

ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిస్థితులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఎప్పట్లాగే ఈసారీ భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. సెల్లింగ్ ప్రెషర్ భారీగా ఉంటే నిఫ్టీకి 24,500 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,300 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 25,300-25,500 మధ్యకు వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.



## బిల్లుల భారం తగ్గాలంటే ఇలా చేయండి..



క్రెడిట్ కార్డ్ బకాయిల చెల్లింపులకు దారులివీ..

క్రెడిట్ కార్డుల్ని సవ్యంగా వినియోగిస్తే వాటితో ఎన్నో లాభాలుంటాయి. ఆర్థిక పరిస్థితుల నిర్వహణలో వీటి పాత్ర ఎంతో ప్రభావవంతం. కానీ దురదృష్టవశాత్తూ చాలామంది ఈ క్రెడిట్ కార్డుల వాడకంతో మితిమీరిన ఖర్చుల వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ క్రమంలోనే బిల్లులను చెల్లించలేని దుస్థితికి చేరుకుంటున్నారు. అయితే భారమైన క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులకు కొన్ని మార్గాలున్నాయి. వాటిలో..

**ఈఎంఐల్లోకి మార్చడం**

చాలా క్రెడిట్ కార్డు సంస్థలు బకాయిలను ఈఎంఐల్లోకి మార్చుకునే సౌకర్యం వినియోగదారులకు ఇస్తున్నాయి. నిజానికి మెజారిటీ బ్యాంకులు ఈ సదుపాయాన్ని ఉచితంగానే కార్డుదారులకు అందిస్తున్నాయి. దీనివల్ల ఒకేసారి పెద్ద మొత్తంలో నగదును సమకూర్చుకునే భారం తప్పుతుంది. అయితే క్రెడిట్ కార్డు బిల్లులను ఈఎంఐల్లోకి మార్చుకునే ముందు కనిపించని చార్జీలు ఏమైనా ఉన్నాయా?, ప్రాసెసింగ్ ఫీజులుంటాయా? అన్నది జాగ్రత్తగా చూసుకోవడం మంచిది.

**బిల్లింగ్ విధానంపై అవగాహన**

క్రెడిట్ కార్డు వినియోగదారులు తప్పక తమ క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ సైకిల్‌ను తెలుసుకోవాలి. బ్యాంకులు క్రెడిట్-ఫ్రీ పీరియడ్‌ను కల్పిస్తాయి. ఇందులో బకాయిల చెల్లింపునకు 30 రోజుల స్టేట్‌మెంట్ సైకిల్, దానిపై 15 రోజుల గ్రేస్ పీరియడ్ ఉంటాయి. ప్రతి నెలా బిల్లింగ్ సైకిల్ ఏ తేదీన మొదలవుతుందో చూసుకోవాలి. ఆ తేదీ తర్వాత కొంటే మనకు పేమెంట్‌కు ఎక్కువ సమయం ఉంటుంది.

ఉదాహరణకు మీ క్రెడిట్ కార్డు బిల్లు డ్యూ డేట్ ఆగ స్టు 4న ఉన్నది. ఆ బిల్లు స్టేట్‌మెంట్ జూలై 18న వ చ్చింది. అయితే జూలై 19న మీరు మీ క్రెడిట్ కార్డు ద్వారా ఓ వస్తువును కొన్నారు. అప్పుడు అది తర్వా తి బిల్లు స్టేట్‌మెంట్‌లో ఉంటుంది. దాన్నిబట్టి సెప్టెం బర్ 4వరకు మీరు దాని చెల్లింపునకు వ్యవధి ఉం టుందన్నమాట. ఒకవేళ జూలై 17న కొంటే ఆగస్టు 4కల్లా చెల్లించాల్సిందే. రెండ్రోజులు ఆగి కొనడం వల్ల ఇంత లాభం ఉంటుంది. సమయం ఎక్కువగా ఉండటం వల్ల నగదు సర్దుబాటుకు వీలుంటుంది.

**పర్సనల్ లోన్**

క్రెడిట్ కార్డు బకాయిలపై పడే వడ్డీరేటు కన్నా.. వ్యక్తిగత రుణాలపై పడే వడ్డీరేటు తక్కువ. కాబట్టి ఎక్కువగా ఉన్న క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లించేందుకు పర్సనల్ లోన్ల సహాయం తీసుకోండి. మీ క్రెడిట్ స్కోర్ బాగుంటే వడ్డీరేటు ఇంకా తగ్గుతుంది. అలాగే మినిమం కంటే ఎక్కువగా క్రెడిట్ కార్డు బిల్లులను చెల్లిస్తే మంచిది. అధిక వడ్డీ బకాయిలను ముందుగా చెల్లించాలి. తక్కువ మొత్తాలను తీర్చడానికే తొలి ప్రాధాన్యత ఇవ్వాలి. అంతకన్నా ముందు అనవసరపు కొనుగోళ్లను తగ్గిస్తే బిల్లుల భారం తగ్గుతుంది.

## ఆల్ట్రాటెక్ సిమెంట్ షాక్..

సెప్టెంబర్ త్రైమాసికంలో 36 శాతం తగ్గిన నికర లాభం..!




దేశంలోకెల్లా అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థ ఆల్ట్రాటెక్ సిమెంట్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో షాక్ ఇచ్చింది. 2024-25 ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంతో పోలిస్తే 36 శాతం నికర లాభాలు తగ్గిపోయాయి. ఆపరేషన్ల ద్వారా ఆదాయం పడిపోయిందని ఆల్ట్రాటెక్ సిమెంట్ వెల్లడించింది. సెప్టెంబర్ త్రైమాసికం నికర లాభాలు రూ.820 కోట్లకు పరిమితమైందని పేర్కొంది. సంస్థ ఆదాయం గతేడాదితో పోలిస్తే 2.4 శాతం తగ్గి రూ. 15,634.73 కోట్లకు పడిపోయిందని తెలిపింది. ఆదాయం సమకూర్చుకోవడంలో మార్కెట్ వర్గాలను అధిగమించినా నికర లాభాల్లో మాత్రం మిస్ అయింది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో నికర లాభం 52 శాతానికి, ఆదాయం 13 శాతానికి పడిపోయాయి.ఎడతెరిపి లేని వర్షాలు కుస్తున్నా గతేడాది సేల్స్ 68 శాతం పెరిగాయని ఆల్ట్రాటెక్ సిమెంట్ తెలిపింది. ఇంధన వ్యయం 14 శాతం తగ్గింది. ఫ్లైయాష్, స్లాగ్ కాస్ట్ పెరిగితే, ముడి సరుకు ఖర్చు తగ్గిందని తెలిపింది. ఇక ఆర్థిక ఫలితాల వెల్లడి నేపథ్యంలో సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ఆల్ట్రాటెక్ సిమెంట్ షేర్ విలువ 0.91 శాతం నష్టంతో ముగిసింది. ఆదాయం తగ్గుతుందన్న అంచనాల మధ్య షేర్ నష్ట పోయింది.

## రిటైర్మెంట్ కోసం పెట్టుబడులు పెడుతున్నారా..

ద్రవ్యోల్బణం ప్రభావాన్ని మరువద్దు

రిటైర్మెంట్ కోసం పెట్టుబడులు పెడుతున్నప్పుడు ద్రవ్యోల్బణం ప్రభావాన్ని పరిశీలించడం చాలాచాలా ముఖ్యం. భవిష్యత్తులో ఆయా వస్తుత్పత్తులు, సేవల ధరల్లో చోటుచేసుకునే పెరుగుదలనే ఈ ద్రవ్యోల్బణం సూచిస్తుంది. ఒకవేళ దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా రిటైర్మెంట్ పెట్టుబడులు పెట్టినైట్లైతే ఆ వచ్చే సొమ్ము పెరిగిన ధరలకే పోతుంది తప్ప.. మీ అవసరాలకు మాత్రం చాలదు. దీనివల్ల మీ పదవీ విరమణ అనంతరం జీవితం కూడా ఆశించిన స్థాయిలో ఆనందంగా ఉండదు. అందుకే ఇప్పటి ద్రవ్యోల్బణం స్థాయి, అప్పటి ద్రవ్యోల్బణం లెక్కల్ని అంచనా వేసి, దానికి తగ్గట్టుగానే పెట్టుబడులకు వెళ్తే లాభదాయకం.

పొదుపుపై ధరల దెబ్బ

రిటైర్మెంట్ సేవింగ్స్‌పై ద్రవ్యోల్బణం ప్రభావం నిజంగా చెప్పాలంటే చాలా ఎక్కువే. ఎంతోమంది వృద్ధులు వారి పెన్షన్, రిటైర్మెంట్ ఫండ్స్‌పైనే ఆధారపడి జీవిస్తుంటారు. అయితే పెరిగే ధరలు వారి రిటైర్మెంట్ సేవింగ్స్ వాస్తవ విలువ క్షీణతకు దారితీస్తాయి. దేశంలో ద్రవ్యోల్బణం హెచ్చుతగ్గులు.. సాధారణ వ్యక్తులు, వేతన జీవులనే అధికంగా ప్రభావితం చేస్తుంటాయి. పదవీ విరమణ అనంతరం పెన్షన్ ఆదాయంపై జీవించేవారికీ ద్రవ్యోల్బణం కష్టాలు తప్పవు. అందువల్ల కాబట్టి ముందుగానే ద్రవ్యోల్బణం అంచనాలతో పెట్టుబడులకు దిగితే ఆ ఇబ్బందులను వృద్ధాప్యంలో అధిగమించవచ్చు. లేకపోతే చాలీచాలని ఆదాయంతో సమస్యల్ని ఎదుర్కొనే ప్రమాదం ఉంటుంది.

ఇదీ సంగతి..

రిటైర్మెంట్ సేవింగ్స్‌ను ద్రవ్యోల్బణం ఏవిధంగా ప్రభావితం చేస్తుందో చూద్దాం. ఉదాహరణకు.. నేడు మీ ఖర్చులు రూ.5,000 లుగా ఉన్నాయి. అయితే 6 శాతం ద్రవ్యోల్బణం ప్రభావంతో భవిష్యత్తులో ఈ ఖర్చు రూ.5,300లకు పెరిగిందనుకుంటే, వచ్చే 30 ఏండ్లలో.. అది దాదాపు రూ.28,700లను తాకగలదు. దీన్నిబట్టి ఒక్కసారి ఆలోచించండి.. మీరు ఈరోజు బాగానే పొదుపు చేస్తున్నామనుకుంటున్న మొత్తాలు, అప్పటికి ఎంతమేరకు మీ ఖర్చుల్ని భరించగలవోనని.

అధిక నిధి ఎలా?

ద్రవ్యోల్బణం ప్రభావం నుంచి మీ రిటైర్మెంట్ ఫండ్స్ రక్షణకు ఈ విధంగా ప్రయత్నించవచ్చని కొందరు నిపుణులు సలహా ఇస్తున్నారు. వాటి ప్రకారం..

ఈక్విటీల్లో పెట్టుబడులు

ద్రవ్యోల్బణాన్ని మించి ఆకర్షణీయ రాబడులను అందుకోవాలంటే.. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులను పరిశీలించడం ఉత్తమం. దీర్ఘకాలంలో పెద్ద ఎత్తున ఆదాయం లేదా లాభాలను పొందాలంటే ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్స్ సరి అని చెప్పవచ్చు. నిజానికి స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. అయితే షార్ట్-టర్మ్ ఇన్వెస్టర్లకే ఈ రిస్క్ ఉంటుందని కూడా గుర్తుంచుకోవాలి. రోజూ చూస్తున్న ఒడిదొడుకులు వీరినే ఎక్కువగా ప్రభావితం చేస్తాయి. లాంగ్-టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది తక్కువే. అందుకే స్వల్పకాల లక్ష్యాలతో ఈక్విటీల్లో పెట్టుబడులకు దిగవద్దు. అందుకు భిన్నంగా ముందుకెళ్తే.. ద్రవ్యోల్బణాన్ని మేనేజ్ చేసే ఆకర్షణీయ రిటర్న్స్‌ను సొంతం చేసుకోవచ్చు. ఆర్థిక నిపుణుల సలహాలు తీసుకున్నైట్లైతే మరింతగా సత్ఫలితాలుంటాయి.

# సినిమా



## అభిమానులతో సూర్య, దిశాపటానీ సెల్ఫీ..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . సూర్య 42వ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి శివదర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. కంగువ నవంబర్ 14న తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడులవుతున్న నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్‌లో సూర్య టీం బిజీగా ఉంది.సూర్య కంగువ టీం ప్రమోషన్స్‌లో భాగంగా నార్తిండియా టూర్‌లో బిజీగా ఉంది. ఇందులో భాగంగా నేడు ఢిల్లీలో సందడి చేసింది. ప్రమోషనల్ ఈవెంట్ ఏర్పాటు చేసిన కాలేజ్ గ్రౌండ్‌కు అభిమానులు, మూవీ లవర్స్ పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సూర్య, డిశాపటానీ, బాబీ డియోల్ స్టేజీపై నుంచి అభిమానులతో కలిసి సెల్ఫీ దిగి సందడి చేశారు. ఇప్పుడీ ఫొటోలు, వీడియోలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి.ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కంగువ ఫ్రెంచ్, స్పానిష్, ఇంగ్లీష్ సహా ఎనిమిది భాషల్లో విడుదల కానుండటంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

## తారక్ వార్ 2 షూటింగ్ కౌంట్ డౌన్



రీసెంట్‌గా దేవర పార్ట్-1తో థియేటర్లలోకి ఎంట్రీ ఇచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాడు జూనియర్ ఎన్టీఆర్. సీక్వెల్‌తో కూడా రెడీ అవుతున్న ఈ స్టార్ యాక్టర్ మరోవైపు టాలీవుడ్, బాలీవుడ్ సినీ జనాలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న వార్ 2ను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఈ మూవీ షూట్‌లో భాగంగా ముంబైలో ల్యాండయ్యాడు.స్పెషల్ సెట్స్‌లో వార్ 2 చిత్రీకరణ కొనసాగుతోంది. 85వ రోజు వార్ షూట్ కొనసాగుతుందంటూ.. తాజా లుక్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. వార్ 2కు సంబంధించి ముఖ్యమైన సీక్వెన్స్ షూట్ కొనసాగుతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. ఈ సారి స్టన్నింగ్ యాక్షన్ ప్యాక్ డ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన వార్తలు క్లారిటీ ఇచ్చేస్తున్నాయి.స్పై జోనర్‌లో వస్తోన్న ఈ మూవీని అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్‌మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.ఇప్పటికే షేర్ చేసిన వార్ 2 గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు పెంచుతోంది. ఈ చిత్రాన్ని 2025 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. వార్ 2లో ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 సినిమాల తర్వాత వస్తున్న ఆరో సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

## ఫ్యాషన్ వీక్‌కే ప్రత్యేక ఆకర్షణగా..




ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న భామల్లో టాప్ ప్లేలో ఉంటుంది బాలీవుడ్ భామ మృణాళ్ ఠాకూర్ . బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది ఈ మరాఠీ ముద్దుగుమ్మ. ఎప్పటికప్పుడు మెస్మరైజింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తుంది మృణాళ్ ఠాకూర్. ఈ బ్యూటీ తాజాగా బాంబ్బే టైమ్స్ ఫ్యాషన్ వీక్ 2024లో సందడి చేసింది. సిల్వర్ కోటెడ్ ఫ్లోరల్ డిజైన్‌డ్ వైట్ కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ ర్యాంప్ వాక్ చేసింది. అనూష రెడ్డి స్టన్నింగ్ అవుట్ ఫిట్‌లో ధగ ధగ మెరిసిపోతూ ఫ్యాషన్ వీక్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఫొటోలు, విజువల్స్ ఇప్పుడు నెటిజన్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం హిందీలోలో నటిస్తుండగా.. పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. కాగా కొన్ని రోజుల క్రితం పాపులర్‌కోసం కెమెరాకు స్టన్నింగ్ ఫోజులివ్వగా.. బ్లాక్ అండ్ గ్రీన్ కాస్ట్యూమ్స్‌లో మెరిసిపోతున్న మృణాళ్ ఠాకూర్ స్టిల్స్ ఇప్పటికే నెట్టింటిని షేక్ చేస్తున్నాయి.

## అదిరిపోయిన 'రాజా సాబ్'

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాలలో ఒకటి రాజా సాబ్ . భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు.అక్టోబర్ 23న రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్‌డే కానుకగా రాజా సాబ్ నుంచి క్రేజీ అప్‌డేట్ ఉండబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ప్రభాస్ గళ్ళ కోటు, నల్ల ప్యాంటు.. లోపల టీ షర్ట్‌తో అదిరిపోయాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.






## నా వ్యాఖ్యలను తప్పుదోవ పట్టించారు

### : నిర్మాత నాగవంశీ

సితార ఎంటర్‌టైనమెంట్స్ అధినేత టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ నాగవంశీ ప్రస్తుతం ఏం మాట్లాడిన వివాదాస్పదం అవుతున్న విషయం తెలిసిందే. మొన్నటికి మొన్న రూ.1500 పెడితే సినిమాతో వచ్చే ఎంటర్‌టైనమెంట్ మరెక్కడా దొరుకుతుందంటూ వ్యాఖ్యలు చేయగా.. రీసెంట్‌గా మరో ఇంటర్వ్యూలో మన ఫేవరేట్ సినిమా హీరోకి వెళితే అతడు అతడి నటన చూడాలి కానీ.. కథ, స్క్రీన్ ప్లే ఇవ్వన్ని ఎందుకు అంటూ కామెంట్లు చేశాడు. దీంతో ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. అయితే ఇదే కాకుండా నాగవంశీ సంక్రాంతికి విడుదల కానున్న సినిమాలపై కూడా కామెంట్లు చేయగా అది వివాదానికి దారి తీసింది.సంక్రాంతికి ఆరు సినిమాలు వస్తాయి కదా.. పోటీ ఎక్కువగా ఉంటుందా..? అని రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు ఈసారి అన్ని సినిమాలు రావు. వచ్చినా.. పెద్దగా కాంపిటీషన్ ఉండదు అని నాగవంశీ అన్నాడు. అయితే ఈ వ్యాఖ్యలు వివాదం కావడంతో తాజాగా క్లారిటీ ఇచ్చాడు. తన మాటలను కొందరు సోషల్ మీడియాలో తప్పుదోవ పట్టించారు. రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి వస్తుందని.. ఆ సినిమా మాకు పోటీ కాదని నేను చెప్పినట్లు మిస్ లీడ్ చేశారు. నేను చెప్పిన మాటలను కొందరు వ్యక్తులు వాళ్లకు అనుకూలంగా రాసుకున్నారు. ఈసారి సంక్రాంతికి ఆరు సినిమాలు రావు.. మూడు వస్తాయి. ఇలా విడుదలవడం ఇండస్ట్రీలో సహజమే. ఒక ప్రొడ్యూసర్‌గా నేను మరొకరి సినిమా హిట్ కాకూడదని ఎందుకు అంటాను ?, ఈ విషయాన్ని ఎందుకు అర్థం చేసుకోలేరు అంటూ నాగవంశీ చెప్పుకొచ్చాడు.

## క్రికెటర్లకు ఆ పరీక్ష ఆపేయండి..

### గవాస్కర్ డిమాండ్

జాతీయ జట్టులోకి రావాలంటే ఫామ్ ఒక్కటే కాదు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలి. కొన్నిసార్లు ప్రతిభావంతులు కూడా ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమైన జట్టులో చోటు కోల్పోయిన సందర్భాలు చాలానే. అయితే.. ఫిట్‌గా లేకున్నా సరే మైదానంలో శతకాల మోత మోగించిన సర్ఫరాజ్ ఖాన్ అందర్నీ అవాక్కయ్యేలా చేశాడు. బెంగళూరు టెస్టులో అతడి 150 పరుగుల ఇన్నింగ్స్ చూసినవాళ్లంతా ఫిట్‌నెస్ ఒక్కటే కాదు ప్రతిభ కూడా కొలమానమే అంటూ పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో భారత దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఫిట్‌నెస్ టెస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

రంజీల్లో టన్నుల కొద్దీ పరుగులు సాధించిన సర్ఫరాజ్ ఖాన్‌కు జట్టులో మాత్రం చోటు దక్కలేదు. అందుకు కఠినమైన 'యో – యో' టెస్టు ఓ కారణం అని తెలిసిందే. అందుకని ఇకనైనా క్రికెటర్లకు యోయో టెస్టులు నిర్వహించకండి అని గవాస్కర్ భారత క్రికెట్ నియంత్రణ మండలికి విన్నవించాడు. యో – యో టెస్టుల పేరుతో ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను అంచనా వేయకండి. ఈ పరీక్షలకు బదులు వాళ్లు మానసికంగా ఎంత బలంగా ఉన్నారో తెలుసుకోండి అని గవాస్కర్ తెలిపాడు.అంతేకాదు ఓ క్రికెటర్ సత్తువను, ఫిట్‌నెస్‌ను పక్కాగా అంచనా వేసేందుకు ఈ పద్ధతి చాలా మంచిదని భారత లెజెండ్ వెల్లడించాడు.' దేశవాళీ క్రికెట్‌లో సర్ఫరాజ్ పరుగుల వరద పారించాడు. అయినా సరే అతడిని సెలెక్టర్లు ఎంపిక చేయలేదు. అందుకు భారత సెలెక్టర్ల బుర్రలో తిరిగే ఫిట్‌నెస్ ఆలోచనలే కారణం. భారతీయుల్లో చాలామంది సన్నని నడుము ఉండదుగా' అని గవాస్కర్ యోయో టెస్టు రద్దు ఎంత ముఖ్యమో వివరించాడు.

ప్రతి సిరీస్‌కు లేదా విదేశీ పర్యటనలకు జట్టు ఎంపిక ముందు భారత ఆటగాళ్లకు యో యో టెస్టు తప్పనిసరి. ఆ పరీక్షలో గట్టెక్కితేనే జట్టులో చోటు దక్కుతుంది. అందుకని క్రికెటర్లు యో యో టెస్టు అంటేనే 'వామ్మో.. లైట్ తీస్కోవద్దురా బాబూ' అని అనుకుంటారు. ప్రస్తుతం టీమిండియాలో అత్యంత ఫిట్‌నెస్ గల ఆటగాడు ఎవరంటే.. విరాట్ కోహ్లీ. యువకెరటం శుభ్‌మన్ గిల్ సైతం ఈ మధ్య ఫిట్‌నెస్‌పై శ్రద్ధ పెట్టాడు.



## దక్షిణాఫ్రికా బౌలర్ అరుదైన ఘనత..



దక్షిణాఫ్రికాబౌలర్ కాగిసో రబాడఅరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో 300 వికెట్లు బౌలర్‌ల జాబితాలో ఆయన చోటు దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికా తరఫున టెస్టుల్లో 300 వికెట్లు తీసిన ఆరో బౌలర్‌గా రబాడా నిలిచాడు. కేవలం 65 టెస్టు మ్యాచ్‌లలోనే రబాడా ఈ ఘనత సాధించడం గమనార్హం.రబాడా కంటే మరో ఐదుగురు బౌలర్‌లు దక్షిణాఫ్రికా 300 టెస్టు వికెట్లు సాధించారు. వారిలో డేల్ స్టెయిన్ (439 వికెట్లు), షాన్ పొలాక్ (421 వికెట్లు), ఎన్తిని (390 వికెట్లు), డొనాల్డ్ (330 వికెట్లు), మోర్కెల్ (309 వికెట్లు) ఉన్నారు. అంటే దక్షిణాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా స్టెయిన్ ముందు వరుసలో ఉన్నారు. ఇక ఓవరాల్‌గా చూసుకుంటే ఈ జాబితాలో శ్రీలంక బౌలింగ్ దిగ్గజం ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నారు.

## రబడ, మల్డర్ ధాటికి బంగ్లాదేశ్ విలవిల..

సొంతగడ్డపై పులిలా గర్జించే బంగ్లాదేశ్ తోకముడిచింది. టీమిండియా చేతిలో ఈమధ్యే చావుదెబ్బ తిన్న బంగ్లా స్వదేశంలో చతికిలబడింది. మిర్పూర్ టెస్టులో దక్షిణాఫ్రికా బౌలర్ల జోరుతో తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులకే ఆలౌటయ్యింది. స్వదేశంలో అంత తక్కువకు కుప్పకూలడం ఇదే మొదటిసారి. కగిసో రబడ(3/26), వియాన్ మల్డర్(3/22)ల పేస్ పవర్ ముందు బంగ్లా బ్యాటర్లు క్రీజులో నిలువలేకపోయారు. అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన దక్షిణాఫ్రికాను తైజుల్ ఇస్లాం (5/49) గట్టి దెబ్బ కొట్టాడు. అయినా మిడిలార్డర్ పోరాటంతో తొలిరోజు ఆట ముగిసేసరికి 34 పరుగుల ఆధిక్యంలో ఉంది.తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే వియాన్ మల్డర్ షాకిచ్చాడు. ఓపెనర్ షద్నామ్ ఇస్లాం(0)ను డకౌట్‌గా వెనక్కి పంపాడు. అదే ఊపులో మొమినుల్ హక్(4), కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో(7)లను మల్డర్ పెవిలియన్ చేర్చాడు. అంతే.. 21 పరుగులకే బంగ్లా మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆతిథ్య జట్టు బాధల్ని మరింత పెంచుతూ రబడ.. కేశవ్ మహారాజులు చెలరేగిపోయారు.సీనియర్ ఆటగాడైన ముష్ఫికర్ రహీం()ను బౌల్డ్ చేసిన రబడ టెస్టుల్లో 300వ వికెట్ ఖాతాలో



వేసుకున్నాడు. అత్యంత వేగంగా ఈ ఘనత సాధించిన సఫారీ బౌలర్‌గా అతడు రికార్డు సృష్టించాడు.రబడ, మహరాజ్‌లు ఫటాఫట్ వికెట్లు తీయడంతో బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 106 పరుగులకే ఆలౌటయ్యింది. సఫారీ బౌలర్ల జోరుకు అందరూ పెవలియన్ చేరగా.. ఓపెనర్ మహ్మదుల్ హసన్ జాయ్ 30 రన్స్‌తో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.


తైజుల్ సూపర్ స్పెల్

బంగ్లాదేశ్‌ను స్వల్ప స్కోర్‌కే కట్టడి చేసిన దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో ధాటిగా ఆడుతోంది. 6 పరుగుల వద్ద కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్ ఔటైనా మరో ఓపెనర్ టోనీ డిజోర్జి(30), యువకెరటం ట్రిస్టన్ స్టబ్స్(23)లు సమయోచితంగా ఆడి బంగ్లా బౌలర్లకు పరీక్ష పెట్టారు. జోరుగా సాగుతున్న సఫారీల ఇన్నింగ్స్‌కు తైజుల్ ఇస్లాం అడ్డుకట్ట వేశాడు.

మొదట టోనీని ఔట్ చేసిన తైజుల్.. వరుసగా స్టబ్స్, డేంజరస్ డేవిడ్ బెడింగమ్(11), రియాన్ రికెల్టన్(27), మాథ్యూ బ్రీట్జ్(0)లను పెవిలియన్ పంపాడు. అతడి విజృంభణతో 52-2తో ఉన్న మర్క్‌రమ్ సేన99-5కు పడిపోయింది. ప్రస్తుతం కైల్ వెర్రెయనె(18 నాటౌట్), వియాన్ మల్డర్(17 నాటౌట్)లు ఆచితూచి ఆడుతున్నారు. తొలిరోజు ఆట ముగిసేసరికి దక్షిణాఫ్రికా 6 వికెట్ల నష్టానికి 140 రన్స్ కొట్టి 34 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

# స్పోర్ట్స్

## ఇద్దరిదీ ఒకటే కల...



ద్వైపాక్షిక సిరీస్‌లు ఎన్ని గెలుపొందినా.. వ్యక్తిగతంగా ఎన్ని రికార్డులు బద్ధలు కొట్టినా సరే 'వరల్డ్ కప్ విజేత' అనిపించుకోవాలనేది ప్రతి క్రికెటర్ తాపత్రయం. అందుకనే ఐసీసీ నిర్వహించే వరల్డ్ కప్ ట్రోఫీల్లో విజయం కోసం శక్తినంతా ధారపోస్తారు ఆటగాళ్లు. వరల్డ్ కప్‌లో ఫైనల్ చేరితే చాలు 'హమ్మయ్యా ఇంక ఒక్క అడుగే.. ప్రపంచ చాంపియన్లం అవుతాం' అని తెగ సంబురపడిపోతారు. కానీ, ఆఖరి మెట్టుపై తడబడి కప్పు చేజారిందంటే.. ఆటగాళ్ల గుండె పగులుతుంది.'ఇన్నాళ్లు పడిన కష్టమంతా బూడిదలో పోసిన పన్నీరు అయిందిపో' అనే బాధతో వాళ్ల కండ్లు చెమ్మగిల్లుతాయి. ఓటమిని తట్టుకోలేక వాళ్లకు తెలియకుండానే కన్నీళ్లు పొంగుకొస్తాయి. అక్టోబర్ 20, ఆదివారం జరిగిన మహిళల టీ20 వరల్డ్ కప్ ఫైనల్ అనంతరం అచ్చం ఇలాంటే దృశ్యాలే కంటపడ్డాయి.మహిళల టీ20 వరల్డ్ కప్‌లో ప్రతిసారి ఆస్ట్రేలియాదే ఆధిపత్యం. 10 జట్లు పోటీలో ఉన్నా సరే.. ప్రత్యర్థులను వణికిస్తూ ఆరుసార్లు ఆసీస్ చాంపియన్‌గా నిలిచింది. అందుకని మిగతా జట్లు కప్ వేటలో ఫైనల్ చేరినా ప్రతిసారి ఓటమే ఎదురయ్యేది. కానీ, ఈసారి సీన్ మారింది. బలమైన ఆస్ట్రేలియాను దక్షిణాఫ్రికా సెమీస్‌లోనే ఇంటికి పంపింది. మరోవైపు న్యూజిలాండ్ సైతం మాజీ చాంపియన్ వెస్టిండీస్‌కు చెక్ పెట్టింది. దాంతో, ఈసారి కొత్త చాంపియన్ అవతరించడం ఖాయమైంది. అయితే.. నిరుడు రన్నరప్ సఫారీ జట్టు కప్ కొడుతుందా?.. తొలి సీజన్, ఆ తర్వాతి ఎడిషన్‌లో ఫైనల్లో ఓడిన న్యూజిలాండ్ విజేతగా నిలుస్తుందా? అనే ఉత్కంఠ అభిమానులను నిదురపోనివ్వలేదనుకోండి.

Printed, Published and Owned by VELLENKI JAYAPAL REDDY, Printed at M/s KAKATIYA PRINTERS, H.No: 24-91/72/1, Block No. 29, Plot Nos. 72,73 and 74, Laxminarayana NagarIDA Uppal, Uppal Mandal, Medchal-Malkajigiri Dist. Telangana- 39. Published at H.No: 3-125/92/86, Anaghapuri Colony, Boduppal, Medipally Mandal, Medchal-Malkajigiri Dist. Telangana- 92,
Editor: VELLENKI JAYAPALREDDY, Cell: 9133445456,9346984911, Chief Editor L . SHYAM SUNDER REDDY, RNI NO : TELTEL/2023/84471,
Website: www.nedudailynews com, e-mail: vellenkijayapalreddy@gmail.com.